హైదరాబాదు ఎడిషన్ HYDERABAD EDITION

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం * హైదరాబాదు బుధవారం 27-8-1975

THE ANDHRAPATRIKA Regd, H/HD-231

సంపుటం: 62 సంచిక: 145 పుటలు: 4 వెల: 25 పైసలు

ఉచితంగా పుస్తకం!!!

అనేక మహాకార్యాలు చేసిన ఒక మహాత్ముని అద్భుత ప్రవచనాలు అందించే అందమైన పుస్తకం మీకు కావాలనుకుంటే నాకు వ్రాయండి. పోస్టు ఖర్చులుకూడ నేనే భరించి ఉచితంగా పంపుతాను.

ఎస్. జాన్‌డేవిడ్, A. M. G.

పోస్టు బాక్సు-12, చిలకలూరిపేట, గుంటూరుజిల్లా.

అత్యున్నతమైన వజ్రాలకు, అనూతనమైన బంగారునగలకు మా షాపుకు ఒకసారి దయచేయండి

ఎల్.కె.ఎస్. జ్యూయలర్స్

ఫోన్: 32775

203, ఎన్.ఎస్.పి. బోర్డురోడ్, మధురై-1.

మేము రేమన్ బోసన్ స్టాంపులు అంచెదము.

మత్స్య పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం కార్యక్రమం

చెరువులమరమ్మతుకు 25% సబ్సిడీ: మునుస్వామివెల్లడి

హైదరాబాదు, ఆగస్టు 26: రాష్ట్రంలో చేపలను పెంచే చెరువులను మరమ్మతు చేయించి, లోతు పెంచడాని రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం సబ్సిడీ ఇవ్వాలని సంకల్పించింది.

మత్స్యశాఖామంత్రి శ్రీ దామోదరం మునుస్వామి ఈ విషయాన్ని నేటి మధ్యాహ్నం విలేఖరులతో మాట్లాడుతూ వెల్లడించారు.

రాష్ట్రంలో చేపల ఉత్పత్తిని అధికం చేయాలన్నది ఈ పథకంలోని లక్ష్యం. ప్రధాన మంత్రి 20 సూత్రాల పథకం క్రింద ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టదలచింది.

ఆధునిక పద్ధతులలో చేపల పట్టడంలో శిక్షణ పొందినవారికి శిక్షణ నిచ్చి, వాటి పెంపకానికి చెరువులు కొన్నిటిని అప్పగించి ఆవిధంగా చేపల పెంపకాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వ సహాయంతో రు. 20 లక్షల ఖర్చు పెట్టి కరీంనగర్‌లో ఒక మత్స్యపారిశ్రామికాభివృద్ధి సంస్థను పెట్టబోతున్నట్లు కూడా ఆయన ప్రకటించారు.

ఇటువంటి మరొక రెండు సంస్థలను పశ్చిమ గోదావరి జిల్లాలోను, రాయలసీమలోను పెట్టే ప్రతిపాదన వున్నది. చేపలు పట్టడానికి తోడ్పడే పడవల నిర్మాణాన్ని చేపట్టడానికి మరికొన్ని సహకార సంస్థలు ఏర్పడేటట్లు ప్రోత్సహించదలచారు. ఈ సంఘాలు బాంకుల వంటి ఆర్థికసంస్థల నుంచి ఋణ రూపంలో సేకరించుకొనవచ్చు.

మత్స్యశాఖలో వికేంద్రీకరణ

ప్రధాని కార్యక్రమాన్ని అనుసరించి, అధికార యంత్రాంగం మరింత సమర్థవంతంగా, చురుకుగా పనిచేయడం కోసం రాజధానిలో వుండే అయిదుగురు డిప్యూటీ డైరెక్టర్లను ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్లుగా నరంగల్లు, కర్నూలు, కాకినాడ, విశాఖపట్నం, ఒంగోలు, లేక గుంటూరులలో నియమించి, వారికి సహాయంగా అదనపు సిబ్బందిని సమకూర్చాలనే ఆలోచన కూడా జరుగుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు

చేపల అమ్మకానికి సరయిన మార్కెటింగ్ సౌకర్యాలు లేని కారణంగా, బెస్ వారినుంచి చౌకగా చేపలను మధ్య దళారీలు కొనుగోలు చేసి, పట్టణాలలో అత్యధికధరలకు అమ్ముకుని విపరీతమైన లాభాలు పొందుతున్నారనీ, ఈ లాభాలు బెస్తవారికే చెందడం, వినియోగదారులకు చౌకగా చేపలు లభించడం అవసరమనే దృష్టితో రాష్ట్ర మత్స్య పరిశ్రమల కార్పొరేషన్ మార్కెటింగ్ సౌకర్యాలు విస్తృతం చేయనున్నదని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్పొరేషన్ లానే బెస్సలనుంచి చేపలుకొనుగోలుచేసి, తన డిపోలద్వారా వినియోగదారులకు అమ్మడం, రాజధానిలో టోకు మార్కెటులో అవాటి ధరలకు వ్యాపారులకు అమ్మడం జరుగుతున్నదన్నారు.

రాజధానిలో కైరతాబాదు, ఆగాపురా, మలక్‌పేట, చిక్కడపల్లి, మెహిదిపట్నం, మసాబ్‌ట్యాంకు, మరొక ఆరుచోట్ల చేపల డిపోలు తెరవబోతున్నారు.

కలకత్తాకు జరుపుతున్న ఎగుమతిని బాగా పెంచాలని కార్పొరేషన్ తలపెట్టింది. ముఖ్యంగా కొల్లేరు సరస్సులో చేపలుపెంచడం ఎగుమతి చేయడంపైన దృష్టి కేంద్రీకరిస్తున్నారు. కైకలూరు, మూసీరులలో రెండు చేపల సేకరణ కేంద్రాలు పెడుతున్నారు. అక్కడి మంచి తాడేపల్లి గూడెం తెచ్చి రైళ్ళలో కలకత్తాకు ఎగుమతి చేస్తారు. ఈ ఎగుమతి విషయమై కేంద్ర మత్స్య పరిశ్రమల కార్పొరేషన్‌లో ఒక ఒప్పందం కూడా జరిగింది.

మత్స్య పరిశ్రమాభివృద్ధికై రు. 50 లక్షలతో రెండు మెక్సికన్ ట్రాలర్లను కార్పొరేషను కొనబోతున్నది.

హైదరాబాదులో ఈ నెల 25వ తేదీన జరిగిన దక్షిణరాష్ట్రాల ఆర్థికమంత్రులసభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీమతి సుశీలా రోహాట్గీ ప్రసంగించినప్పటి దృశ్యం. ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ పి. రంగారెడ్డిని, కర్ణాటక ఆర్థిక మంత్రి శ్రీ గోండ్రా దేసు కూడా చిత్రంలో చూడవచ్చు.

పనులు పటిష్టంగా జరిగేందుకు పబ్లిక్ వర్క్స్ శాఖ విభజన

ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి, రవాణారోడ్లుభవనాలశాఖలఏర్పాటు

హైదరాబాదు, ఆగస్టు 27: పబ్లిక్ వర్క్స్ శాఖను ప్రభుత్వం రెండు శాఖలుగా విభజించింది. విద్యుచ్ఛక్తి, నీటిపారుదల ఒక శాఖగా రూపొందాయి. మిగతా శాఖ పి. డబ్ల్యు. డి.కి సంబంధించిన తక్కిన విషయాలను చూస్తుంది. దీనికి రవాణా, రోడ్లు, భవనాల శాఖ అని పేర పెట్టారు.

విద్యుచ్ఛక్తి, నీటిపారుదలకు సంబంధించిన కొత్త శాఖ కాలువలు, ఆయకట్టు అభివృద్ధి, నీటిపారుదల పథకాల మొదలయిన వాటిని పరిశీలిస్తుంది. ఆహార ఉత్పత్తికి సంబంధించిన భారీ ప్రాజెక్టులు— నాగార్జునసాగర్, పోచంపాడు, ఇంజనీరింగ్ పరిశోధన మొదలైనవి తప్ప తక్కిన పథకాలన్నీ ఈ శాఖలోకి వస్తాయి. ఇంకా పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ కర్మాగారం, కేంద్ర యంత్ర విభాగం, నదులు— వాటి సంరక్షణ, గోదావరి బారాజు, నాగార్జునసాగర్, పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులు మంచి నీళ్ళ సప్లయి, విద్యుచ్ఛక్తి రాబడి ఈ శాఖ క్రిందకు వస్తాయి.

పి. డబ్ల్యు. డి. శాఖలో మిగిలిన ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ క్లబ్, గృహనిర్మాణ సమూహ సంస్థ, రోడ్లు, వంతెనలు, రేవులకు సంబంధించిన సమాచారం, ప్రభుత్వ ఉద్యానవనాలు, చిన్నచెరువులు మొదలైన భాగాలన్నీ రెండవ శాఖలోకి వస్తాయి.

వేర్వేరు శాఖలను చూసే గెజిటెడ్ అధికారులను కూడా ఆయా శాఖలకు బదిలీచేశారు.

ప్రాజెక్టులకు సంబంధించిన శాఖ మాత్రం సెక్రటేరియట్ స్థాయిలో ప్రత్యేకంగా గుర్తించబడుతుంది.

పబ్లిక్ వర్క్స్ శాఖలో మిగిలిన పనులతో పాటు రవాణా బాధ్యతను కూడా రెండవ శాఖకు అప్పగించారు. ఈ బాధ్యత ఇప్పుడు హోంశాఖ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్నది. ఈ శాఖ ఇకపై రవాణా, రోడ్లు, భవనాల శాఖ అని పిలవబడుతుంది.

హోమ్‌శాఖలో వున్న అయిదు రవాణా సెక్షన్లు, ఈ సెక్షాకు అప్పగించారు. డిపార్టుమెంటులో పాటు గెజిటెడ్ ఆఫీసర్లు, ఎన్. జి. వోలు కూడా బదిలీ అవుతారు.

కొత్తగా నియమించిన నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖకు కార్యదర్శి పదవిని సృష్టించి ఆ పదవిలో శ్రీ ఎం. గోపాలకృష్ణన్‌ను నియమించారు.

మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో నలె నీటిపారుదల శాఖను సూపర్‌వ్యవస్థీకరించనున్నట్టు నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తిరాయుడు వెల్లడించారు.

ఈ శాఖ అభివృద్ధికి వివిధ అంశాలపై పరిశీలనలు జరుగుతున్నాయి

రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరపనున్నట్టు మంత్రి తెలియజేశారు.

ఇప్పుడు భారీ, మధ్యమ, సన్నకారు నీటిపారుదల పథకాలకు నిధులు ఈ భాగాలను చీఫ్‌ఇంజనీర్ అధ్యక్షత్వంలో వుంచుతారు. నాగార్జునసాగర్, పోచంపాడు, గోదావరి బారాజులకు ఎప్పటి లాగే ప్రత్యేకించి చీఫ్ ఇంజనీర్లు వుంటారు.

ఇదే విధంగా సూపరింటెండింగ్ ఇంజనీర్ల విధి నిర్వహణలో కూడా మార్పులు తీసుకువస్తారు. ఇప్పుడు బిల్లాకు ఒక సూపరింటెండింగ్ ఇంజనీరు వున్నారు. పునర్వ్యవస్థీకరణ తర్వాత ఈ అధికారి ఆయా ప్రాంతాలలో కార్యక్రమాలపై పర్యవేక్షణ, దర్యాప్తు, పనులను అమలు పెట్టడం మొదలైన పనులకు నియోగింపబడతారు.

పాట్నాలో గంగ పరవళ్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 26: పొంగిపరవళ్లు తొక్కుతున్న గంగాజలాలు పాట్నా పురుషుల ప్రాంతాన్ని ముంచివేయటంతో పరిస్థితి మరింత విషమించింది. ఆ నగరం పశ్చిమ, మధ్య ప్రాంతాలు ఇదివరకే జలమయం అయాయి.

రోడ్లు, రైలు మార్గాలు, టెలికమ్యూనికేషన్లు, దెబ్బతినటంతో ఆ నగరం మిగతా దేశంలో వెలిపడిపోయింది.

కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ ఈ ఉదయం అక్కడ పరిస్థితి చూడటానికి వెళ్ళారు. కాని ఆయన వెళ్ళిన విమానం దిగేందుకు తావులేక, ఆకాశంనుంచే అంతా చూసి ఢిల్లీ తిరిగి వచ్చారు. బాధితులకు సహాయం సత్వరమే పంపటమే తక్షణకర్తవ్యమని ఆయన అన్నారు.

ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ బలవంతపు పదవీ విరమణ

హైదరాబాదు, ఆగస్టు 27: స్థానిక చింతలబస్తీ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. రోశయ్యను నామమాత్రంగా పదవీ విరమణ చెయ్యడానికి ముందుగానే ప్రభుత్వం రిటయిరు చేసింది.

ప్రజాశ్రేయస్సు దృష్ట్యా పదవీ విరమణ చెయ్యవలసిందిగా ఆయనకు ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

పదవీ విరమణకు సంబంధించిన 1975 నియమ నిబంధనలను అనుసరించి ఈ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్స్ ప్రైస్ డైరెక్టరు శ్రీ ఎస్. నారాయణరావును 1961 సెన్సస్ రూల్స్ ప్రకారం పదవీ విరమణ చేయించారు. ఆయన ఇప్పుడు సస్పెన్షన్‌లో వున్నారు. ఉత్తర్వు అందగానే ప్రజాశ్రేయస్సు దృష్ట్యా పదవీ విరమణ చెయ్యవలసిందిగా వీరికి ఉత్తర్వులు చేశారు.

ఇవ్వాళ ఉద్యోగాలలో నుంచి తొలగించిన 30 మందిలో కనీసం మొత్తం 150 మంది ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్వాసన చెప్పినట్టు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

ఈ లోజు తొలగించిన వారిలో ఎక్సయిజు, వ్యవసాయం, సహకార శాఖల్లో కొందరు డిప్యూటీ డైరెక్టర్లు, ఆ స్థాయిలోని మరి కొందరు అధికారులు వున్నట్టు ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఎన్. జి. వోలలో అసమర్థులు, అవినీతి పరులైన ఉద్యోగులను కూడా తొలగించడానికి ఒక పరిశీలనా సంఘాన్ని ఏర్పాటు చేయనున్నారు. సెప్టెంబరు 15 లోపుగా ఈ పరిశీలన కార్యక్రమం ఆరంభమవుతుందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

ఇంట్లో దొంగనోట్ల ముద్రణ: మున్సిపల్ కౌన్సిలర్ అరెస్టు

తిరునల్వేలి, ఆగస్టు 26: 20 రూపాయల దొంగనోట్లు ముద్రించారనే ఆరోపణపై శంకరన్ కోయిల్ మునిసిపల్ కౌన్సిలర్‌తోసహా ఆరుగురిని పోలీసులు అరెస్టుచేశారు. శంకరన్ కోయిల్ తిరునల్వేలికి సుమారు 50 కిలోమీటర్ల దూరంలోవుంది.

ఈ దొంగనోట్లను ముద్రించటానికి ఉపయోగించబడినదన్నట్లు చెప్పబడుతున్న ఒక ముద్రణ యంత్రాన్ని తదితర పరికరాలను యీ కౌన్సిలరు యింటినుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొన్ని దొంగ నోట్లుగూడా పట్టుబడ్డాయి.



వర్షాలవల్ల వంతెన పతనం

ధర్మవరం దగ్గర రైళ్ళ రాకపోకలు బంద్

బెంగుళూరు, ఆగస్టు 27: భారీవర్షాల మూలంగా గుంతకల్లు—బెంగుళూరు రైలు మార్గంలోని మలుగూరు చాకర్లపల్లి స్టేషన్ల మధ్య వంతెన కూలిపోయింది. రైలుపట్టాలు ప్రవాహంలో కొట్టుకు పోయాయి. ధర్మవరం సమీపంలో జరిగిన ఈ ప్రమాదం వల్ల రైళ్ళ రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

సికింద్రాబాదు— బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌ను పాకాల, కాట్పాడి మీదుగా నడిపించారు. 85 బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ ధర్మవరం వరకు మాత్రమే నడుస్తుంది. 86 బెంగుళూరు— సికింద్రాబాదు ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేశారు. 97/98 వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌లు సికింద్రాబాదు తిరుపతి మధ్య మాత్రమే తిరుగుతాయి. ధర్మవరం— బెంగుళూరు మధ్య నడిచే రైళ్లన్నీ రద్దు అయ్యాయి.

వెస్టర్నూరు డివిజన్‌లోని ఈ ప్రాంతమంతా కుంభవృష్టిచేత జలమై పోయిందని— మళ్లీ ప్రకటించేవరకు రైళ్ళు సైన పేర్కొన్న విధంగా నడుస్తాయని రైల్వే అధికారులు తెలియ జేశారు.

అత్యవసరపరిస్థితివల్ల ఒనగూడిన సత్ఫలితాలు: బ్రహ్మానంద రెడ్డి హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 26: ప్రభుత్వం, ప్రజలు నిరంతర జాగరూకతతో ఉండటం అవసరమనీ, హింసాకాండ మొదలైన అరాజకవిస్ఫోటాలు ప్రస్తుతం లేవుకదా అని ప్రాలుమాలరాదనీ దేశీయాంగమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ఇవ్వాళ అన్నారు.

అత్యవసర పరిస్థితి ప్రకటించిన తర్వాత ఈ రెండు మాసాలలో జరిగిన దానికి మొత్తం మీద దేశంయావత్తూ అనుకూల వైఖరి చూపినందుకుఆయన సంతృప్తివ్యక్తంచేశారు.

ఈ రెండు నెలలలో పోలీసులు ఒక్కసారైనా ఆఖరుకు బాష్పవాయు ప్రయోగం కూడా చేయవలసిన అవసరం రానందుకు ఆయన ముఖ్యంగా సంతోషం వెల్లడించారు.

పోతే చెప్పుకోదగిన రెండవ ముఖ్యాంశం దేశమంతటా క్రమశిక్షణభావం ప్రబలటం అన్నారు. ఈ భావం ఇట్లాగే కొనసాగి, అత్యవసర పరిస్థితిని తొలగించిన పిమ్మట కూడా, వెనుకటి పరిస్థితిలాంటిది తిరిగి ఏర్పడకుండా ఉండటం అవసర మన్నారు.

రాజకీయ కార్యకలాపాల సంగతి అటుండగా, పారిశ్రామిక సంబంధాలలోనూ, యువకులు, విద్యార్థులకు సంబంధించిన రంగాలలోనూ క్రమశిక్షణ, దీక్షాభావం ఏర్పడటం, రాష్ట్రాలలోనూ కేంద్రంలోనూ సరిపోలా యంత్రాంగం పనిచేసే తీరు మెరుగవటం గణింపతగ్గ దన్నారు.

రాజకీయుద్యాల విషయంలో వారు సజావుగా వ్యవహరిస్తే ఎట్టి అభ్యంతరం వుండదనీ, అధికారంలోకి రావటానికి దగ్గర దారులు లేవనీ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో విమర్శలకు, వ్యాఖ్యలకు కావలసినంత అవకాశం వుంటుందనీ కాని అది రాజ్యాంగేతర, హింసాత్మక రూపాలు తాల్చరాదనీ ఆయన అన్నారు.

మన జాతి లక్ష్యాలలో ప్రాలుమాలు తనం ఒకటనీ, ఇప్పుడు సాధించిన దానిని ఆ లక్షణంవల్ల జార విడుచుకోకుండా చూసుకోవాలనీ, అందుకు అప్రమత్తత అవసరమనీ ఆయన అన్నారు.

డిటెన్షన్లను గురించి ప్రస్తావిస్తూ తమ మంత్రిత్వశాఖ ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వాలతో నిరంతరం సంబంధం పెట్టుకొని ఆయా సందర్భాలను సమీక్షిస్తూ వున్నదన్నారు.

బంగ్లాదేశ్ ప్రజారాజ్యమే: భుట్టోకు ఖోండాకర్ లేఖ

ఇస్లామాబాద్, ఆగస్టు 26: బంగ్లాదేశ్ ప్రజారాజ్యంగానే కొనసాగుతున్నదనీ, సేరు ఇస్లాం రాజ్యంగా మార్చబడలేదనీ అధ్యక్షుడు ఖోండాకర్ పాకిస్తాన్ ప్రధానమంత్రి భుట్టోకు పంపిన ఒక సందేశంలో స్పష్టం చేశారు.

ఆగస్టు 15న బంగ్లాదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడురోజులకు పాక్ ప్రధాని శ్రీ భుట్టో పంపిన సందేశానికి సమాధానంగా శ్రీ ఖోండాకర్ గత వారాంతాన జవాబు పంపారు. 'బంగ్లాదేశ్ ప్రజారాజ్యం. ప్రజలచే ప్రభుత్వమూ మన ఉభయ దేశాల మధ్య కొత్త అధ్యాయం ఏర్పడటం త్వరలో ప్రారంభం కాగలదని నమ్మకంతో ఎదురు చూస్తున్నారు. ఉభయ దేశాల మధ్య సామాజిక సంబంధాలు ఏర్పడాలనీ, మన మధ్య 'స్నేహ పాత్రభావాలు నెలకొనాలనీ కోరుతున్నాం' అని శ్రీ ఖోండాకర్ వ్రాశారు. శ్రీ ఖోండాకర్ లేఖను పాకిస్తాన్ ప్రభుత్వం గురువారి విడుదల చేసింది.

ఇదిలా వుండగా బంగ్లాదేశ్ నూతన ప్రభుత్వాన్ని వాటికన్‌నేటి గుర్తించింది.

ఇదిలా వుండగా బంగ్లాదేశ్‌లో పశ్చిమ బెంగాల్‌కు గల 1349 వైశ్యల పరిహారట్టహా మరింత జటిలం చేయటం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ బి. ఎల్. గుప్తా కలకత్తాలో పత్రికలవారికి తెలియ చేశారు.

బంగ్లాదేశ్‌కు విమాన మార్గాన టపా పంపటం జరుగుతూన్నదని పశ్చిమ బెంగాల్ సర్కిల్ పోస్ట్‌మాస్టర్ జనరల్ తెలియ చేశారు.

ఢాకాలోని భారత ఏజెంటులు 15న తేదీ తరువాత పంపిన టెలిగ్రాములు విస్తృ మొదట సారిగా కలకత్తా చేరాయి. అయితే వార్తాసంస్థల టెలిప్రింటర్ లైనులు మాత్రం యింకా పునరుద్ధరించబడలేదు.

28 న రాష్ట్రపతి హైదరాబాదు ఆగమనం

హైదరాబాదు, ఆగస్టు 27: రాష్ట్రపతి ఫఖ్రుద్దీన్ అలీ అహ్మద్ ఆగస్టు 28 మధ్యాహ్నం గం. 12.10 ని.లకు విమానంలో హైదరాబాదు వస్తారు. సెప్టెంబరు 14న ఇక్కడ నుంచి నాగపూర్ వెళ్తారు. ఇక్కడ బారారంలోని రాష్ట్రపతి నిలయంలో వారు బస చేస్తారు.

గ్రామాలలో పెట్రోలు బంకుల ద్వారా అవసర వస్తువుల పంపిణీ

కేంద్రపెట్రోలియంశాఖమంత్రి కె.డి.మాలవీయాసూచన

కలకత్తా, ఆగస్టు 26: గ్రామీణప్రాంతాలలో కొన్ని నిత్యావసర వస్తువులను ప్రయోగాత్మకంగా పెట్రోలు డిపోల ద్వారా పంపిణీ చేయ వచ్చునని కేంద్ర పెట్రోలియం రసాయనాలమంత్రి శ్రీ కె. డి. మాలవీయ సూచించారు.

దేశంలో ప్రస్తుతం ఇట్టి పెట్రోలు బంకులు 10,800 దాకా వున్నాయని, వీటిలో 80 శాతం గ్రామీణ ప్రాంతాలలో వున్నాయని ఈ బంకుల ద్వారా కిరసనాయిలు, మందులు, ఎరువులు, పంచదార, మొదలైన నిత్యావసర సరకులను గ్రామీణులకు పంపిణీ చేయవచ్చునని విన్న ఇక్కడ ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ మంత్రి అన్నారు.

ఈ మధ్య క్రూడాయిలు ధర విపరీతంగా పెరిగిపోవడం చాలా బాధాకరమని పేర్కొంటూ అయితే ఇందుకు మూడు ఉత్పత్తి చేసే పర్దా మన దేశాలను నిందించలేమని ఆయన అన్నారు. ఈ దేశాలు ఉత్పత్తి చేసే చమురును ఇంతకాలం సంపన్న దేశాలు తక్కువ ధరకు కొని దానిని సృధాగా వాడుతున్నాయని ఆయన అన్నారు.

పెట్రోలియం వస్తువులో 80 శాతం ఉత్పత్తి రంగంలో ప్రధానమైన ఇంధనం గానో, ముడిసరుకుగానో వాడబడుతున్నవనీ, ప్రస్తుతం తగ్గించినదానికన్నా ఎక్కువగా ఈ వస్తువుల వినియోగాన్ని దేశంలో తగ్గించలేక పోవడం శోచనీయమన్నారు. నీలియంతలోందరగా ఇంధనం కోసం పనిలేట పనిచేసే పనులను లక్ష్యపెట్టకోవలసివుస్తుందని చెప్పారు. బారబదేలం సాధ్యమైనంత త్వరలో చమురు విషయంలో స్వయం సమృద్ధిని సాధించదలుచుకున్నదని, భారత్ ప్రస్తుతం 75 లక్ష టన్నుల క్రూడాయిలును ఉత్పత్తి చేస్తున్నారని, దేశానికి కావలసిన మొత్తంలో ఇది నూరవ వంతు అని మంత్రి చెప్పారు.

పెట్రోలియం పెట్రోలియం సరుకులు దిగుమతి చేసుకోడానికి 1,200 కోట్ల రూపాయలు ఖర్చవుతోందని చెప్పారు. నిజ ప్రధానాంశానికి వేరంలో 120, 130 లక్షల టన్నుల మేరకు క్రూడాయిలు ఉత్పత్తి, కావచ్చు నన్నారు.

గుంటూరు హిందూ కాలేజి

అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో M. A. తెలుగు, ఎకనమిక్స్, హిస్టరి ప్రయివేటు విద్యార్థులకు Evening Classes ప్రారంభం !!

అనుభవజ్ఞులైన అధ్యాపకులచే అత్యుత్తమ శిక్షణ

FEE of Rs. 650/- Payable in two Instalments

Library Fee of Rs. 60/- Repayble after the Course is Completed.

CLASSES BEGIN ON 8th SEPTEMBER

Admissions commence on 1st September

వివరములకు:

ఆర్గనైజర్, హిందూ కాలేజి డెవలప్‌మెంటు కమిటి, హిందూ కాలేజి, గుంటూరు.

నిర్యాణము

మరపురాని మా కూతురు

కుమారి వాలె భాగ్యలక్ష్మి

17.8.75 తేది సాయంత్రం 6.45 గంటలకు కర్నూలులో మా సమక్షంలో మమ్ములను, బంధుమిత్రులను అపార దుఃఖ సముద్రంలో ముంచి, పరలోకురాలైనదని తెల్పుటకు సిగ్గిలి చింతించుచూ, భగవంతుడు ఆమె ఆత్మకు శాంతిని చేకూర్చవలెనని ప్రార్థించుచున్నాము.

ఇట్లు,

తండ్రి—వాలె జుబన్న, తల్లి—వాలె నాగమ్మ.

తాత—కె. అయ్యన్న. అమ్మమ్మ: కె. అయ్యమ్మ

పెద్దక్కయ్య— ఎస్. నాగేంద్రమ్మ

బావ— ఎస్. నాగరాజు

మేనమామ— కె. నాగన్న

అక్కయ్య—కె. సరస్వతి

చెల్లెలు— వి. సరస్వతి

నాయనమ్మ: పి.నాగమ్మ

జననము: 6—7—55.

మరణము: 17—8—75.

కర్నూలు — 23.8.75

సెప్టెంబర్ విడుదల!

"జన్మజన్మల బంధం"

మహోజ్వల సాంఘిక వర్ణ చిత్రం

ఏవిఎమ్ ప్రొడక్షన్స్

పూజ

ఈస్ట్‌మన్‌కలర్



దర్శకత్వం: మురుగన్ కుమరన్

AVM PRODUCTIONS

కూటలు: ఎస్.ఆర్.నంది పాటలు: డా॥దాశరథి, కొసరాజు సంగీతం: రాజన్-నాగేంద్ర

గంటల పంచాంగం

శ్రీ రాక్షస సం. శ్రావణ బహుళ పంచమి 1975 ఆగస్టు 27 బుధవారం బహుళ పంచమి ప. 1—07, అశ్విని పా. 7.58, వర్జ్యం ప.3.30ల 5.17కు. 1975 ఆగస్టు 28 గురువారం బహుళ షష్ఠి ప. 3.02 భరణి రా.10.21 వర్జ్యం ఉ. 6—31 ల 8—17 కు.

ఆంధ్రపత్రిక

ఒరులే యివి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథముల కెల్లన్.
(మహాభారతము.)

శ్రీ రాక్షస సం. శ్రావణ బహుళ పంచమి బుధవారం

శ్రీ మార్చెయిస్ ధోరణి

ఫ్రాన్సు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ జార్జి మార్చెయిస్ ఇటీవలే తమ పార్టీ స్వాతంత్ర్యాన్ని చాటుతూ ఒక ప్రకటన చేశారు. ఈ ప్రకటనని ఆయన ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో చేశారు. "ఫ్రాన్సు దేశపు కమ్యూనిస్టు పార్టీ విధానం అన్ని విధాలుగానూ పారిస్‌లోనే నిర్ణయింపబడుతుంది, మాస్కోలో కాదు...మా వెఖరి ఫ్రాన్సులోని యథార్థాలమీద ఆధారపడి ఉంటుంది" అని ఆయన అన్నారు. ఈ సమావేశం జరగటానికి ముందు 'స్పాన్డా' పత్రికలో లెనిన్ సిద్ధాంతాలు పల్లబడరాదన్న ధోరణిలో ఒక వ్యాసం పడింది; ఫ్రాన్సు మొదలయిన కొన్ని దేశాలలో మావ పక్షపు రాజకీయ పక్షాలు మెత్తతి కుదుర్చుకొనటం క్రెమ్లిన్‌కి నచ్చలేదని ఈ వ్యాసం సూచిస్తుంది. ఫ్రాన్సులో సోషలిస్టు పార్టీ, కమ్యూనిస్టు పార్టీలు కలిసి పని చేస్తున్నాయికాని ఒక సంవత్సరంగా వీరి మధ్య విభేదాలు పొడసూపుతున్నాయి. పోర్చుగల్‌లోని పరిణామాల విషయంలో ఈ విభేదాలు బాగా కనిపిస్తున్నాయి. అయితే, శ్రీ మార్చెయిస్ సోషలిస్టు పార్టీతో మైత్రి భగ్నం కాకుండా తాను చూసుకుంటామని గట్టిగా చెప్పారు. పోర్చుగల్‌లో తను "సోదరు"లు హత్య కాకుండా చూసే బాధ్యత తమకి ఉందని ఆయన అన్నారు. పోర్చుగల్‌లో కమ్యూనిస్టు పార్టీకి చాలా తక్కువ వోట్లు పడ్డాయి. అయినప్పటికీ ఈ పార్టీ తను బలాన్ని మించిన అధికారం చెలాయించటానికి ప్రయత్నించటం వలనే కావచ్చు. ఆ దేశం ప్రజలలో అత్యధిక సంఖ్యాకుల అభిప్రాయానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారన తగిన వారి ఆగ్రహానికి గురి అవుతోంది. దీనంతటినీ సాసిస్తూ శక్తులపరిగా శ్రీ మార్చెయిస్ ఖండిస్తున్నారు కాని తమ పార్టీ పోర్చుగల్ సైనిక వర్గాలలోనూ, సోషలిస్టు పార్టీతోనూ కూడా స్నేహాన్ని వదులుకొనదని ఆయన వికరిస్తున్నారు. ఒక ప్రముఖుడయిన స్పెయిన్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు కూడా ఈ మధ్యనే తమ పార్టీ దేశంలోని అధిక సంఖ్యాకుల ఇష్టానికి వ్యతిరేకంగా ఏమీ చెయ్యబోదని హామీ ఇచ్చారు. ఆ విధంగా చెయ్యటానికి ప్రయత్నిస్తే తామే నష్టపోతామని ఆయన అన్నారు. "అరాజక పరిస్థితులో అభివృద్ధి వీలు కాదు. ఏది సాధ్యం అవుతుందో తెలుసుకుని, దాని ప్రకారం లక్ష్యాన్ని నిర్ణయించి చిత్తశుద్ధితో పని చెయ్యాలి. కమ్యూనిస్టు పార్టీ రాజకీయంగా, ఆర్థికంగా ప్రజాస్వామ్యాన్ని కోరుతోంది. సోషలిస్టు పార్టీ కూడా ఈ కోరికనే కలిగి ఉందేమో చూడాలి," అని శ్రీ మార్చెయిస్ అన్నారు. నేరుగా సోవియట్ యూనియన్ అధికారం కింద ఉన్న పోలాండ్, హంగేరీ, చెకోస్లావాకియాలాంటి దేశాలని మినహాయిస్తే పాశ్చాత్య దేశాలలో పెరుగుతున్న వామపక్షపు కమ్యూనిస్టు పార్టీలు కొన్ని కొంత స్వాతంత్ర్యం చూపటానికి సాహసిస్తున్నట్లు స్పెయిన్, ఇటలీ కమ్యూనిస్టు నాయకుల ప్రకటనలు సూచిస్తాయి.

సినీపరిశ్రమ అభివృద్ధి: 'జీవనజ్యోతి' శతదినోత్సవ సభలో సూచనలు

విజయవాడ, ఆగస్టు 24: హైదరాబాద్‌లో తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి తెలుగు సినీనటులు, నిర్మాతలు రాష్ట్రప్రభుత్వానికి చేయూత నివ్వాలని ఎక్సయిజు శాఖామంత్రి శ్రీ వి. పురుషోత్తమ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

డి. వి. ఎస్. ప్రొడక్షన్స్ వారి రంగుల చిత్రం "జీవనజ్యోతి" శతదినోత్సవ సభకు శ్రీ పురుషోత్తమరెడ్డి అధ్యక్షత వహించారు. "త్వరలో హైదరాబాద్‌కు తరలించాలి" అని ఆయన ఉత్సవానికి హాజరయిన సినీ ప్రముఖులందరినీ ఉద్దేశించి చెప్పారు.

అవి శతదినోత్సవాలను విజయవాడలోనే జరుపుకోవడం రాష్ట్రంలోని ఖిలిగతా ప్రాంతాలలోకూడా నిర్వహించడం మంచిదని ఆయన సూచించారు. సినిమా రంగం ఒక్కటే సామాన్యునికి వినోదం కల్పిస్తోందని ఆయన అన్నారు.

నిర్మాతలకు కోట్ల కొలదిరూపాయలు సంపాదన వుంటుందని అపోహ నిజం కాదని, ఈ నాడు చలనచిత్ర రంగం సంక్షోభంలో ఉన్నదనీ, సినీనటులకు సాంకేతిక నిపుణులకు చేతినిండా పనిలేదనీ, స్టూడియోలు మూత పడుతున్నాయనీ ఆయన అన్నారు తెలుగునాటలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా కృషిచేస్తుందని ఆయన చెప్పారు. మంచిచిత్రాన్ని నిర్మించిన నిర్మాత డి. వి. ఎస్. రాజుని అభినందించారు.

ఈ వారికి ముఖ్యఅతిథిగాను బహుమతి ప్రదాతలు. హాజరయిన రాష్ట్రమంత్రులు అనంతశయనం మంత్రి శ్రీ బుచ్చిబాబు వెంకటరావు, సినిమాలు, పిక్చర్ చిత్రాలు, కరువు అధ్యక్షులు ఈతకోటలో శ్రీరామ జీవనజ్యోతి వంటి చిత్రాన్ని అందించడం ముదావహమన్నారు. చలనచిత్ర నిర్మాణ పరిశ్రమను హైదరాబాద్‌కు తరలించడానికి ముఖ్యమంత్రి విశేషంగా కృషిచేస్తున్నారని, ఈసందర్భంలో చలనచిత్రాల పంపిణీకి ముఖ్యకేంద్రముగా ఉన్న విజయవాడ నగరాన్ని సుందరమయినదిగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి సినీరంగంలోని పెద్దల సహకారం కూడాఅవసరమని ఆయన అర్థించారు.

ఈ ఉత్సవం దుర్గా కళామందిరంలో జరిగింది. దుర్గా కళామందిరం స్థాపకులు దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు, ఆతర్వాత శివలెంక శంభుప్రసాద్‌గారు చేసిన కృషికి మంత్రివెంకటరావు జోహార్లర్పించారు.

తొలుత ఆంధ్రపత్రిక సంపాదకుల. కీ.శే. శంభుప్రసాద్ గారి దివ్యస్మృతికి అంజలి ఘటిస్తూ సభవారు ఒక నిమిషం మౌనం పాటించారు.

విజయపిక్చర్స్ జనరల్ మేనేజర్ శ్రీధరా సత్యనారాయణ స్వాగతం పలికారు. కవి శ్రీ నారాయణరెడ్డి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

నటీనటులకు సాంకేతిక నిపుణులకు, ముఖ్యఅతిథులకు చెరుకూరి పూర్ణచంద్రరావు, శ్రీ వెంకటరామయ్య పూలహారాలు సమర్పించారు.

నిర్మాత శ్రీ డి. వి. ఎస్.రాజుకు, దర్శకుడు విశ్వనాథ్‌కు, కథానాయకుడు శోభన్‌బాబుకు, కథానాయిక వాణిశ్రీకి, ఇతర నటీనటులకు సాంకేతిక నిపుణులకు విజయపిక్చర్స్‌వారి అభినందనపత్రాలను శ్రీ దేవదాస్ (సినీనటుడు) శ్రీ కె.ఎల్. రావు కుమారి నిర్మలమారి లక్ష్మీలు సమర్పించారు.

సందర్శకులకు, ప్రదర్శకులకు, నిర్మాతకు, నటీనటులకు, సాంకేతికనిపుణులకు అందమయిన ట్రోఫీలను మంత్రిశ్రీ వెంకట్రావు అందజేశారు. బహుమతులుఅందన, ప్రదానం ముగిసిన తర్వాత సమధానవరంగల్ సాగింది. నిర్మాత శ్రీ డి. వి. ఎస్. రాజు మాట్లాడుతూ తెలుగు చిత్ర రంగం అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తున్నానన్నారు. నటీనటులు సాంకేతిక నిపుణుల సహకారానికి ప్రేక్షకుల ఆదరణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దర్శకుడు శ్రీ కె. విశ్వనాథ్‌తమ ప్రసంగంలో బాక్సాఫీస్ సూత్రాలను అధిగమించి నిర్మించబడిన చిత్రం నూరురోజులు నడిచిందంటే తెలుగు ప్రేక్షకుల ఉత్తమాభిరుచే కారణమన్నారు. హీరో శోభన్‌బాబు, ఈ చిత్రంలో తన నటనగురించి పొగడుతూ 25 వేలమంది మహిళలముందు ఉత్తరాలు వచ్చాయన్నారు.

మార్కెట్ ధరలు

హైదరాబాద్

బంగారం-వెండి ధరలు

హైదరాబాదు, ఆగస్టు 26 :—

బంగారం తులం రూ.	611 80
వెండి 1 కిలోగ్రాం	1285—00
„ 10 గ్రాములు	13 00

బొంబాయి, కలకత్తాలలో

స్టాండర్డ్ బంగారం (రెడి) రూ	547.00
వెండి (రెడి) రూ.	1327
కలకత్తా—వెండి (రెడి) రూ.	1295

విశాఖ పిచ్చాసుపత్రి

నూరు సంవత్సరాల మనుగడ

ఆంధ్రదేశంలో ప్రప్రథమంగా స్థాపించిన ప్రముఖ విశాఖ పిచ్చాసుపత్రికి దక్కుతుంది. ఈపిచ్చాసుపత్రి 1863లో స్థాపింపబడింది. అంతకు ముందు స్థితి స్థిమితం లేనివారిని విశాఖపట్నంలోని సెంట్రల్ జైలులో వుంచేవారు. 1863 లో ఈ పిచ్చాసుపత్రి రెవరెండ్ సెంట్రల్ జైలులోని పిచ్చివారందరినీ ఇక్కడికి తీసుకురావడం జరిగింది. ఈ ఆసుపత్రికి ఒక్క ఆంధ్రజిల్లాలేకుండే కాక ప్రక్కని వున్న ఒరిస్సా, మధ్య ప్రదేశ్ రాష్ట్రాలనుంచి కూడా పేషంట్లని తెచ్చి ఇక్కడ చేరుస్తూ వుంటారు. పిచ్చాసుపత్రులు రాష్ట్రంలో విశాఖపట్నం లోనూ, హైదరాబాద్‌ల లోను మాత్రమే వున్నాయి.

ప్రస్తుతం ఈ ఆసుపత్రిలో 300 మంది పేషంట్లకి వసతి, వైద్య సదుపాయాలు వున్నాయి. ఇందులో 225 మంది పురుషులకి 75, మంది స్త్రీలకి వసతులు వున్నాయి. అయితే నీరు కాక వైద్యంచే అప్రదేశపుడు వచ్చి, వైద్య సదుపాయం కాని, సలహా గాని పొంది వెళ్ళి పోయే పేషంట్లు కూడా వుంటారు.ఇక్కడ వున్నవారిలో 3 విధాలైన పేషెంట్లు వున్నారు. మొదటి రకం" అబ్జర్వేషన్" (పరిశీలన) లో వున్నవారు, రెండవరకం వైద్యం పొందుతున్నవారు, మూడవరకం పిచ్చి కుదిరినా అక్కడినుంచి తీసుకువెళ్ళే కుటుంబ సభ్యులు ఎవరూలేక (Un claimed) వున్నవారు, పేషంట్లని తీసుకు వెళ్ళేవారు ఎవరూ లేక పోతే ఆసుపత్రిలో ఎంతకాలం అయినా వుండవచ్చు.

పిచ్చి కుదిరి ఆసుపత్రిలోని వుండిపోయిన వారికి కొన్ని కుటీర పరిశ్రమలు ఇక్కడ ప్రారంభించారు. ఇందులో కుట్టుపని, చేనేత, వడ్రంగి, అట్లకేలు, కెడమేడ్ దుస్తుల వంటి చేతిపరిశ్రమలు వున్నాయి. పిచ్చి కుదిరి ఆసుపత్రిలోని వుండి పోయిన చాలా మంది ఈ కుటీర పరిశ్రమలలో రోజూ పని చేస్తూ వుంటారు. వారికి రోజుకి రు. 2 భత్యం ఇస్తారు. మొత్తం అన్ని రకాల పేషంట్లకీ రోజూ ఉచితంగా భోజనం పెడతారు. ఒక్కొక్క పేషంటుకీ రోజుకీ రు. 2.50 పైసలు ఖర్చు చేస్తారని అధికారులు తెలియచేశారు. ఈ ఆసుపత్రి నిర్వహణకి ఏటా ప్రభుత్వం రు. 8 లక్షల వరకూ ఖర్చు చేస్తున్నది. ఇందులో పేషంటులకి రు. 112000లు, పేషంట్ల భోజనానికి రు. 250000లు, ఉద్యోగుల జీతాలకి రు. 400000 లు ఖర్చు అవుతున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంటు డా. ఎస్. వి. భాస్కరరావు తెలియచేశారు.

ప్రస్తుతం ఆసుపత్రిలో 7 సరు మెడికల్- ఆఫీసర్లు, 14 నర్సులు, 38 మంది సాంకేతిక సిబ్బంది, 68 మంది నాలుగవ తరగతి సిబ్బంది వున్నారు. సముద్రానికి చేరువగా వాల్తేరు ప్రాంతంలో 52 ఎకరాల స్థలంలో ఈ ఆసుపత్రి వుంది. పూర్వం ఈ ఆసుపత్రి రాక ముందు మతి చెడిన వారిని సెంట్రల్ జైలులో ఉంచే వారట. తరువాత ఈ ఆసుపత్రి తెరచారు.బహుశా ఈ కారణం వలన నేనూ ఈ ఆసుపత్రిలో కూడా జైలులో వలెనే సెల్సు నిర్మించి, కటకటాల తలుపుల వెనుక పేషంట్లను వుంచడం జరుగుతోంది. మా నూనూలు జైళ్లలో "క్రిమినల్స్" వలెనే లాగు, ఛొక్కా, దంతే వాటు నీలం అట్టి. కటకటాల వెనుక నిలుచుని తమని చూడవచ్చిన వారిని జైళ్లలో "క్రిమినల్స్" వలె ఈ పేషంట్లు చూస్తూ వుంటారు. ఈ ఆసుపత్రి చూడడానికి వచ్చిన ఎవరి కంటా ఇది "ఆసుపత్రి" వలె కాక, ఇది ఒక "జైలు" వలెనే కనపడుతుంది.

ఈ మధ్య విశాఖలోని పత్రికా విలేఖరులని ఈ ఆసుపత్రికి తీసుకు వెళ్ళి చూపించారు. ఇక్కడ ఒక "సెల్"లో పేషంటుని కలిశాం. ఈయన చాలా పట్టుకు సరయం అయిపోయినవేషంటు. రు. 5, 6 వేలు ఆర్జించేవారుట. మాతో ప్రధాన ఎమర్జన్సీ ప్రకటన పత్రిక వుంది. పూర్వం ఈ ఆసుపత్రి రాక ముందు మతి చెడిన వారిని సెంట్రల్ జైలులో ఉంచే వారట. తరువాత ఈ ఆసుపత్రి తెరచారు.బహుశా ఈ కారణం వలన నేనూ ఈ ఆసుపత్రిలో కూడా జైలులో వలెనే సెల్సు నిర్మించి, కటకటాల తలుపుల వెనుక పేషంట్లను వుంచడం జరుగుతోంది. మా నూనూలు జైళ్లలో "క్రిమినల్స్" వలెనే లాగు, ఛొక్కా, దంతే వాటు నీలం అట్టి. కటకటాల వెనుక నిలుచుని తమని చూడవచ్చిన వారిని జైళ్లలో "క్రిమినల్స్" వలె ఈ పేషంట్లు చూస్తూ వుంటారు. ఈ ఆసుపత్రి చూడడానికి వచ్చిన ఎవరి కంటా ఇది "ఆసుపత్రి" వలె కాక, ఇది ఒక "జైలు" వలెనే కనపడుతుంది.

ఈ మధ్య విశాఖలోని పత్రికా విలేఖరులని ఈ ఆసుపత్రికి తీసుకు వెళ్ళి చూపించారు. ఇక్కడ ఒక "సెల్"లో పేషంటుని కలిశాం. ఈయన చాలా పట్టుకు సరయం అయిపోయినవేషంటు. రు. 5, 6 వేలు ఆర్జించేవారుట. మాతో ప్రధాన ఎమర్జన్సీ ప్రకటన పత్రిక వుంది. పూర్వం ఈ ఆసుపత్రి రాక ముందు మతి చెడిన వారిని సెంట్రల్ జైలులో ఉంచే వారట. తరువాత ఈ ఆసుపత్రి తెరచారు.బహుశా ఈ కారణం వలన నేనూ ఈ ఆసుపత్రిలో కూడా జైలులో వలెనే సెల్సు నిర్మించి, కటకటాల తలుపుల వెనుక పేషంట్లను వుంచడం జరుగుతోంది. మా నూనూలు జైళ్లలో "క్రిమినల్స్" వలెనే లాగు, ఛొక్కా, దంతే వాటు నీలం అట్టి. కటకటాల వెనుక నిలుచుని తమని చూడవచ్చిన వారిని జైళ్లలో "క్రిమినల్స్" వలె ఈ పేషంట్లు చూస్తూ వుంటారు. ఈ ఆసుపత్రి చూడడానికి వచ్చిన ఎవరి కంటా ఇది "ఆసుపత్రి" వలె కాక, ఇది ఒక "జైలు" వలెనే కనపడుతుంది.

ఈ మధ్య విశాఖలోని పత్రికా విలేఖరులని ఈ ఆసుపత్రికి తీసుకు వెళ్ళి చూపించారు. ఇక్కడ ఒక "సెల్"లో పేషంటుని కలిశాం. ఈయన చాలా పట్టుకు సరయం అయిపోయినవేషంటు. రు. 5, 6 వేలు ఆర్జించేవారుట. మాతో ప్రధాన ఎమర్జన్సీ ప్రకటన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

నిర్మల్ బస్టాండు

ఆర్యా, నిర్మల్ బస్టాండులో మనుషులు నిలబడుటానికి బస్సులు ఆగటానికి మరియు బస్సులదగ్గరకు పోవుటకు నడుము లేకుండ బురద యున్నది.

ఇదిగాక నిర్మల్ కాలేజికు పోవటానికి అడ్డముగా మోర్లు యున్నది. అని కూడ మునిసిపాల్టి వారు చూచి తీయటమలేదు. దానికి ప్రెస్సుకలీగారు కూడ చూడడము లేదు. ఇది నిర్మల్ దుస్థితి.

డి. మనోహర్, బ్రాహ్మణపురి, నిర్మల్ ఆ. బి.

ఖాళీల భర్తీ

ఆర్యా, గత విద్యా సంవత్సరం జనవరి నెలలో మా సాయం కళాశాల కామర్సు డిపార్టుమెంటులోని నల్గురు అధ్యాపకులలో ముగ్గురిని బదిలీ చేశారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు జరుగుతున్నా ఆ ఖాళీలను ఇంకా భర్తీ చేయలేదు.

వి. ఎస్. వేమరాజు, చిలకలపూడి బి. కామ్, ఎల్. ఆర్. ఆర్. సి. వి. ఆర్. సాయంత్రం కళాశాల, విజయవాడ.

తరగతులు మొదలుకావాలి

ఆర్యా, డిగ్రీ మొదటి సంవత్సరం తరగతులుసకాలంలో మొదలుపెడితేకాని చదువు కొనటానికి కావలసిన వ్యవధి ఉండదు.

కుర్దుల్రాజు నరసిరాజు, మొదటి బి. కామ్, కోలమూరు, భీమవరం తాలూకా, ప. గో. జి.

ప్రాథమిక విద్యనుండియే....

ఆర్యా, సంస్కృత భాషను ప్రాథమిక విద్య నుండియే బోధించినచో బాలురకు జ్ఞాపకశక్తి మంచి ఉచ్చారణ మొదలయినవి అలవడుటకు అవకాశమున్నది. ప్రాచ్యవిద్యా భ్యాసము చేసిన వారికి జీవనోపాధికి అవకాశములు కూడ పెరుగును.

వానిలాల అరుణాచలము (సంస్కృత భాష వ్యవస్థించిన నిరుద్యోగి), సాహిత్యశిరోమణి, యు. బి. అక్కమము, మూలపేట, నెల్లూరు—524003.

'అంతరాయం'

ఆర్యా, ఆకాశవాణి హైదరాబాద్ అధికారికి ఒక విన్న విన్నపము పేరు ఒక కార్యక్రమము వింటుంటే పేరే రెండు కార్యక్రమములు వినవచ్చు ఉంటుంది. తెలుగులో వార్తలు 'ఏ' మీటరుపై వింటుంటే మిగిలిన 'బి' సి (వివిధ భారతి, యువవాణి కార్యక్రమములు వినవచ్చు ఉంటాయి. ఈ విధంగా జరుగుటవలన మాకెంతో బాధ కల్గుచున్నది.

పెద్ది రమణమ్మ విజయేంద్ర, ఇ.నెం. 17—7—312, ఝాలుత్పురం, హైదరాబాద—500025.

తెలుగుభాషా సదస్సు

ఆర్యా, ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు విద్యా సంస్కర్త అయిన శ్రీ జగన్మోహనరెడ్డిగారి ఆదేశానుసారం అన్ని విషయాలా శాఖాసదస్సుల నేర్పాటు చేస్తున్నారు. తదనుగుణంగా అనుబంధ కళాశాలల తెలుగు శాఖాధికారుల సదస్సు ఈ నెల 4వ తేదీన జరిగింది. ఆ సదస్సునకు హాజరు కావలసిన తాకీదు అదేరోజు చేరింది. అంచేత ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్న ఆ సదస్సులో పాల్గొనే అవకాశం లేకపోయింది. ఈ సర్క్యులరులో నున్న మరొక కళాశాలకు కూడ అదేవిధంగా అవ్యవధిగా వర్తమానం చేరిందని తెలిసింది.

కాబట్టి భవిష్యత్తులోనైనా బాగా ముందుగా వర్తమానం పంపి, ఉత్సాహంగా ఆయా సదస్సులలో పాల్గొనే అవకాశం కల్పించాలని, ఇప్పుడు జరిగిన విధానం పునరావృతం కారాదని విశ్వవిద్యాలయాధికారులకు సత్రికాముఖంగా మనవి చేసుకుంటున్నాను.

సుచంద్ర, ప్రధానాంధ్రోపన్యాసకులు, శీలం సిద్ధారెడ్డి అండ్ జ్యోతి కళాశాల, భమ్మం, ఆం.ప్ర.

తెలుగులో రవీంద్ర భారతి

ఆర్యా, మహాభాగ్యనగరంలో గల "రవీంద్ర భారతి" సాంస్కృతిక కార్యక్రమాలకు నిలయం. కాని ప్రపంచ తెలుగు మహాసభలు జరుపుకొనే సమయంలో కూడా, రీనికి "రవీంద్రభారతి" అని ఒక్క అంక్షరములో యుండి తెలుగులో లేకుండుట మాకు ఆశ్చర్యాన్ని కలిగించుచున్నది.

వంగా చంద్రరావు, రెండవ బి. కాం. ఎ. వి. కళాశాల, గన్‌మహాల్, హైదరాబాద్

సినీ నటులు-బాధ్యత

ఆర్యా, దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించిన తర్వాత అవినీతి, అక్రమాలకు సంబంధించిన వివిధరకములైన వ్యక్తులు, అ. ఆస్తులపై తీవ్రంగా దర్యాప్తు జరుగుతోంది.

అట్టి దర్యాప్తులో గల కొద్ది రోజులగా సినీనటుల ఆస్తిపాస్తులపై కూడా విచారణలు జరుగుచున్నట్లు, అయితేఅట్టి నటులు తమ ఆస్తులు ఉండవలసిన ఖరీదుకు బదులు సి. 20 శాతం కాని 30 శాతంకాని నిలువ చేయునని లెక్కయిచూపించడం జరుగుతోందని వార్తా పత్రికల ద్వారా తెలుస్తోంది.

నిత్యం సినిమా నటులలోనూ, వారి స్వంత సినిమా, లలోనూ అవినీతి, అన్యాయానికి, అక్రమానికి, దుర్వ్యవస్థానికి, తీవ్రంగా వ్యతిరేకిస్తూ న్యాయం బయట పెడతామని, ఏ నాటికైనా వ్యాయం తెలుస్తుందనే వీరు తమ స్వంతి వ్యవహారాలలో ఇలాంటి అక్రమ, అవినీతి చర్యలు అవలంబించడం విచారకరం సమాజంలో మార్పు తీసికొని రావాలని రకరకాలుగా సినిమాలు తీసే వీరు తమలో మార్పు తెచ్చుకో లేక పోతున్నారు.

అయితే ప్రజలనీదానికి నీరు తమ నటనా జీవితంలోపలే నిజజీవితంలో కూడ సక్రమంగా నడుస్తున్నట్లు నిరూపిస్తే సదరు నటులపై అభిమానము, గౌరవం పెరిగి వారివారి నటజీవితానికి చాలా మేలు కలుగుతుంది. అయితే వారిలో మార్పు రెచ్చకొనుట వారి బాధ్యతే.

అట్లూరిగాంధి, చక్రపాణిరావు కుమారుడు, దొటపల్లి, మోటూరు521323 కృ.జి.

చిత్రవిచిత్రం

"సోగ్గాడు" పర్యటనకార్యక్రమం

సెప్టెంబర్ నెల ఒకటవ్వుంది, చివరి రోజు వరకు ఆంధ్ర ప్రదేశ్‌లోని కొన్ని ముఖ్య ప్రదేశాలను పర్యటించే కార్యక్రమాన్ని "సోగ్గాడు" రూపొందించుకొన్నాడు.

సోగ్గాడు పర్యటించే ప్రదేశాలు: సెగినేడు నిల్చి, మండపేట, ఈడ్పుగల్లు, విజయవాడ మరియు హైదరాబాద్.

ఈ పర్యటన వుద్దేశ్యం జయసుధ, జయచిత్రలతో శృంగార గీతాలు పాడడం, దుష్టులను మదమణచడం.

పాల్గొనే తారాగణం శోభన్‌బాబు, రాజబాబు, సత్యనారాయణ, అల్లురామలింగయ్య అర్జా జనార్దనరావు, జయసుధ, జయచిత్ర మరియు నాగేష్.

ఒక సారి చిత్రీకరణలో నాయకీ, నాయకులతోబాటు సుమారు మంది డ్యాన్సర్లు పాల్గొంటున్నారు.

ఆర్టిస్టులకు విజయవాడ మనోరమ హోటల్‌లో బస ఏర్పాటు చేశారు. మిగతా బృందానికి వెల్‌కమ్ హోటల్‌లో వసతులు ఏర్పాటు చెయ్యబడ్డాయి.

"మూడు లక్షలు"

ఈ పర్యటన కార్యక్రమానికి మూడు లక్షలు ఖర్చు కాగలదని అంచనా వెయ్యబడింది.

సురేష్ రామానాయుడు గారిది భారీ చెయ్యి. ఆయన నిర్మించే చిత్రాలలో క్వాలిటీ కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది.

'సోగ్గాడు' పాత్ర శోభన్‌బాబుకు పెద్ద బ్రేక్ కాగలదు. ఈ చిత్రానికి కె. బాపయ్య దర్శకుడు.

అక్టోబరులో జరిగే యిన్‌డోర్ షెడ్యూలులో 'సోగ్గాడు' చిత్రనిర్మాణం పూర్తవుతుంది.

నవంబరులో నవయుగ ద్వారా విడుదలవుతుంది.

—శ్రీనివాస్.

చిరునవ్వులు

27-8-1975 బుధవారం

శక సం. 1897 భాద్రపద మాసం 5

* మేషం : అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.
* వృషభం : లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ఆరోగ్యం బాగుండదు. పుణ్యకార్యాలు చేస్తాను.
* మిథునం : వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది.
* కర్కాటకం : ప్రయోజనంగల సంభాషణలు జరుపగలరు. ప్రయాణాలు వాయిలా పడతాయి.
* సింహం : మీ కార్యక్రమాల్లో అనుకూలత అభిస్తుంది. రావలసిన డబ్బు అందుతుంది.
* కన్య : సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. అనవసరమైన వ్యయం చేస్తారు.
* తుల : మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.
* వృశ్చికం : ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పడవలసి వస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి.
* ధనుస్సు : సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. విద్యా నైపుణ్యానికి రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.
* మకరం : ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది.
* కుంభం : సంతోషకరమైన వార్తలను వింటారు. సాహసిక వ్యవహారాలు లాభించవు.
* మీనం : కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలించగలవు.

--మహేష్

మోడురినమన్య

నమ్మి కరెంటు

(10 రు. బహుమతి పొందిన లేఖ)

కరెంటు స్తంభాలు రెండు సంవత్సరాల క్రింద వేశారు. ఇంకా ఇంటివరకు కరెంటు రాలేదు.

సి. మోహన్‌రెడ్డి, సన్నిసొట్ట బాన్స్‌వాడ తాలూకా, ని. జి.

దగ్గులూరు కొరత

6000 జనాభాకు మా వూరిలో పురుషులకి సాయిఖాదా లేదు.

శిద్దాని కోటి జనవళాగన్న. దగ్గులూరు నరసాపురం తాలూకా, ప. గో. జి.

చిరువోలులంక రోడ్లు

మా వూరిలో నడవడానికి మట్టి రోడ్లు కూడ లేవు.

కె. సుభాష్‌చంద్రబోస్, చిరువోలులంక, పయా మోపిదేవి, దివి తాలూకా, కృ. జి.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

ఈ క్రింది పనులకు సి. డబ్ల్యు. డి. లో రిజిస్టర్డ్ మరియు పేరుపొందిన సంస్థల నుండి ఈ క్రింది సంతకందారునిచే సీలు చేసిన టెండర్లు కోరబడుతున్నవి.

క్రమ సం.	పని పేరు.	సుమారు విలువ	దరావతు సొమ్ము	టెండరు పారంభపరీదు	పూర్తి చేయు కాలపరిమితి
		రు.	రు.	రు.	
1.	బెల్లంపల్లి మాదారం వద్ద మహాపీఠభని నం—2 ఇన్‌క్లయిన్ నకులర్.సి.సి.గాంట్రీ,హాలర్ షెడ్, ఫాన్‌హౌస్, ఎక్స్‌పాన్స్ మాగజైన్, సబ్‌స్టేషన్, లాన్‌టీన్, స్మాల్ ఫిల్టర్ బెడ్ మరియు క్రాస్ డ్రైనేజి నకులతోనూ, డబ్ల్యు. బి. ఎం. రోడ్డు, ఇన్‌క్లయిన్ షెడ్డులు, మరియు కాంపౌండ్‌గోడ నిర్మాణం.	719000	14380	30	పనికి నియమించిన తేదీ నుండి పంద్రెండు నెలలు.
2.	—డిటో— —డిటో— రామకృష్ణపురం ఇన్‌క్లయిన్ నెం.7 ఆర్. కె. వద్ద.	538000	10760	30	—డిటో—
3.	మండమారి ఇన్‌క్లయిన్ నెం. కె. కె. నెం. 5 ఏ వద్ద పికింగ్ ఫ్లోర్, మరియు గాంట్రీ,హాలర్ షెడ్, ఫాన్‌హౌస్, కాంటీన్ ఇన్‌క్లయిన్ షెడ్డులు మరియు కాంపౌండ్ వాల్ మరియు స్మాల్ ఫిల్టర్ బెడ్ నిర్మాణం.	365000	7300	20	—డిటో—

1. టెండరుపత్రములు 15—9—1975 వ తేదీ సా. 4 గంటలవరకు అమ్మబడును.
2. టెండర్లు 16—9—1975 వ తేదీ సా. 5 గంటలవరకు స్వీకరింపబడును.
3. టెండర్లు 20—9—1975 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు తెరువబడును.
4. పరిమాణములు షెడ్యూళ్ళు మరియు స్పెసిఫికేషనులుకల టెండరు ఫారము, ఎక్కౌంట్స్ ఆఫీసర్, (I) ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పి. ఒ. లేక ది అడిషనల్ జనరల్ మేనేజర్, ది. ఎస్. సి. కో. లిమిటెడ్, పి. ఒ. బెల్లంపల్లి లేక అడిషనల్ జనరల్ మేనేజర్, ది ఎస్. సి. కో. లిమిటెడ్, రామగుండం డివిజన్స్, పి. ఒ. గోదావరి ఖనివారి ఆఫీసునందు ఆఫీసు పనిదినము లన్నింటిలో ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు అయా పనికి ఎదురుగా తెలువబడిన సొమ్ము చెల్లించిన వారికి అమ్మబడును.
5. ధరావత్తు సొమ్మును ఎక్కౌంట్స్ ఆఫీసర్ (I)కొత్తగూడెం కాలరీస్, లేక అడిషనల్ జనరల్ మేనే

విశాఖపట్నం జిల్లా పరిషత్ — విశాఖపట్నం

ప్రకటన

విశాఖపట్నము జిల్లాపరిషత్ మరియు పంచాయితీ సమితులలో యీజమాన్యములలో పని చేయుటకు యీ క్రింది సెడ్యూలు దాలా ఉద్యోగములకు "కార్యదర్శి, విశాఖపట్నం జిల్లాపరిషత్ విశాఖపట్నము" చిరునామాకు తే10—9—75వ తేదీ లోగా, తెరుగు రశీదు పాందు రిజిష్టరు టపాలో అందునట్లుగా దరకాస్తులు అరటావుపై జతెల్లకాగితముపైన యీ క్రింద తెలుపబడిన వివరములతో పంపవలెను.

.....ఉద్యోగమునకు దరఖాస్తు

1. దరకాస్తుదారుని పూర్తి పేరు.
2. తండ్రి లేక సంరక్షకుని పేరు : దరఖాస్తుదారు వివాహిత అయిన స్త్రీ అయినచో భర్త పేరు.
3. ప్రస్తుత చిరునామా.
4. శాశ్వత చిరునామా
5. పుట్టిన స్థలము, తాలూకా, జిల్లా.
6. పుట్టిన తేదీ (ధృవ పత్రము నకలులో)
4. విద్య, మరియు సాంకేతిక అర్హతలు, (ధృవ పత్రముల నకళ్లలో)
8. సెడ్యూల్డు కులములు లేక తెగలకు లేక వెనుకబడిన తరగతులలో నేదైన ఒక దానికి చెందియున్నచో, ఆ కులము లేక తెగ లేక వెనుకబడిన తరగతి వివరములు— (ధృవపత్రములు నకలు జతపరచవలెను)
9. యుదివరకు ఏదైన ఉద్యోగములో ఉన్న ఎడల దాని వివరము :
10. రుసుము చెల్లింపు బాపతు : చలానా వగైరా వివరములు.
11. అభ్యర్థి సంతకము :

2) దరఖాస్తుదారులు రు. 5/— (అయిదు రూపాయలు) రుసుమును తమ దరఖాస్తుతో చెల్లించవలెను. అభ్యర్థియి తమ రుసుమును విశాఖపట్నము జిల్లాలో స్టేటు బ్యాంకుఆఫ్ఇండియా బ్రాంచీలోగాని, ప్రభుత్వ ఖజానాలోగాని "విశాఖపట్నము జిల్లాపరిషత్ జనరల్ ఫండు" ఖాతాకు జమకట్టి అసలు చలానా దరఖాస్తుతో జతపరిచి పంపవలయును. లేదా యిండియన్ పోస్టలు ఆర్డరును విశాఖపట్నము జిల్లాపరిషత్ కార్యదర్శివారికి, విశాఖపట్నము హెడ్‌పోస్టాఫీసులో చెల్లించే విధంగా పంపవలయును.

3) సెడ్యూల్డు కులములకు, లేక తెగలకు చెందిన దరఖాస్తుదారులు రుసుమును చెల్లించ నవసరములేదు. అట్టి దరకాస్తుదారులు తమ కులము లేక తెగకు తెలియపరచు ధృవపత్రము సదరు తాలూకా తహశీల్దారు లేదా డిప్యూటీ తహశీల్దారువద్ద నుండి పొంది దరఖాస్తుకు జత పరచవలెను.

4) వెనుకబడిన వర్గములకు చెందిన అభ్యర్థులు తమ దరకాస్తులలోపాటు యీ క్రింది నమూనాలో ఒక ధృవపత్రమును ఒక గెజిటెడ్ అధికారి లేదా ఎం. ఎల్. ఏ. లేక ఎం. ఎల్. సి. లేక ఎం. పి. నుండి పొంది జతపరచవలయును.

COMMUNITY CERTIFICATE

This is to certity that Sri/Smt/Kumari ..... son/wife/daughter of Shri.....residing at..... belongs to S. No.....in group.....which is included in the list of other backward classes specified in G. O. Ms. No. 1793/Education/dt. 23.—9 – 70, as amended by the Government, from time to time and commissions instructions etc. for candidate.

Date:
Place:

Signature:
Designation:
Office Seal:

5) ప్రస్తుతం యీ జిల్లా పంచాయితీరాజ్య సంస్థలలో నాన్ డి.ఎస్. సి. కాండిడేట్సుగా పనిచేయుచున్న ప్రతివారు వారిదరకాస్తులు పంపవలెను. అట్టి దరఖాస్తు వేయనివారు ఉద్యోగము నుండి తొలగింపబడుదురు. అట్టివారు తమ దరఖాస్తుతో వారియొక్క సర్వీసు వివరములను తెలుపు పత్రమును ఆ సంబంధించిన బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరుగారినుండిగాని ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయునిగారి నుండిగాని తీసుకొని జతపరచవలెను.

6) సెలక్షనులేదీనూంచి ఒక సంవత్సరకాలము మాత్రమే సెలక్షనులిస్తు అమలులో ఉండును. ఆ లోపుగ ఉద్యోగము లభించని వారిపేర్లు సెలక్షను లిస్టునుండి నోటీసు లేకుండగనే తొలగింప బడును.

7) ఒకే అభ్యర్థి తమ అర్హతల ననుసరించి ఏ పోస్టుకైననూ లేక అట్టి అర్హతలనుబట్టి అన్ని పోస్టులకు దరకాస్తు చేయవచ్చును. ఒకపోస్టుకు పెట్టిన దరఖాస్తు మరియొక్క పోస్టునకు అంగీకరింపబడదు. రుసుము ప్రతి దరఖాస్తునకు వేరుగ చెల్లింపవలెను. ప్రతి దరఖాస్తు వేర్వేరు కవరులలో ఫలానా ఉద్యోగమునకు దరఖాస్తు అని కవరుపై ని వివరముగా వ్రాసి పంపవలెను.

8) పై నిబంధనలకు ఎట్టి సడలింపులు ఉండవు. అసంపూర్తి దరఖాస్తులు, రుసుము చెల్లించని, దరకాస్తులు, సకాలంలో చేరని దరఖాస్తులు అంగీకరింపబడవు.

9) దరఖాస్తుదారులు తమ దరఖాస్తులతో ఆయా పోస్టులకు అర్హతను సంపాదించిన సర్టిఫికేట్లు మరియు పుట్టినతేదీ సర్టిఫికేట్లు నకళ్లు గెజిటెడ్ ఆఫీసరుచేత సంతకము చేయించి పంపవలయును.

10) అభ్యర్థులు, విశాఖపట్నము జిల్లాపరిషత్ కార్యాలయమునందు, సెలక్షనుకమిటీఎదుట ఇంటర్వ్యూకు పిలిచినపుడు తమ స్వంత ఖర్చులపై ఇంటర్వ్యూనకు హాజరు కావలెను. హాజరగునపుడు వారితో వారి అర్హతల ఒరిజినల్ సర్టిఫికేట్లు తీసుకొనివారవలయును. ఇంటర్వ్యూ సమయము మరియు తేదీ అభ్యర్థులకు వేరుగ తెలియజేయడమగును.

షెడ్యూలు

వరుస సం.	ఉద్యోగముపేరు	ఖాళీల సంఖ్య	వయసు పరిమితి నాటికి	అర్హతలు
1.	మెడికల్ ఆఫీసర్లు (అల్లోపతిక్)	1	18 సం. పైబడి మరియు 35సం. లోపు.	ఎం. బి. బి. ఎస్. లేక డి. ఎం. అండ్ యస్.
2.	కాంపౌండర్లు (ఆయుర్వేదిక్)	3	డిటో	ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు ఆయుర్వేద బోర్డు వారిచే గుర్తింపబడిన ట్రైనింగు ప్యాసయి యుండవలెను.
3.	కాంపౌండర్లు (అల్లోపతిక్)	5	డిటో	డిప్లొమా, పార్టుసి గ్రేడు2 పొంది యుండవలెను.
4.	సెకండరీ గ్రేడు టీచర్లు	15	18 సం. పైన 55 సం. లోపు	సెకండరీ గ్రేడు ట్రయిలు నింగు సర్టిఫికేటు పొంది యుండవలెను.
5.	హయ్యర్ గ్రేడు టీచర్లు	105	డిటో	హయ్యర్ గ్రేడు ట్రయిలు నింగు సర్టిఫికేటు పొంది యుండవలెను.
6.	పైప్‌పిట్టర్లు	2	18 సం. పైన 30 సం. లోపు	ఎస్. ఎస్. ఎల్. సి. లేక దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై యుండ వలెను మరియు పైపు టింగు హయ్యర్ ప్యాసయి యుండవలెను.
7.	లోయర్ డివిజన్ గుమస్తాలు.	3	డిటో	ఎస్. ఎస్. ఎల్. సి. లేక దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై యుండ వలెను.

11) సెడ్యూల్డు కులములు, తరగతులు వెనుకబడిన వర్గములకు వారి వయోపరిమితి, జనరికముగ దుర్బలత్వముగల వ్యక్తులకు నిబంధనల ననుసరించి వయోపరిమితి సడలింపబడును.

12) 5వకాలములో చూపబడిన విద్యార్హతలేకాక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిచే ఆమోదింపబడిన విద్యార్హతలు కలవారు కూడా ఉద్యోగములకు దరఖాస్తు చేయవచ్చును.

13) పై పోస్టులకు జీతభత్యములు ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి యివ్వబడును.

14) తాత్కాలికముగ పనిచేయుచున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను ప్రస్తుతము పని చేయుచున్న అధికార్తద్వారా తే. 10—9—75లోగా యీఆఫీసుకు అందునట్లుగ పంపవలెను.

(సం) సెబాస్టియన్‌రాజు,
కార్యదర్శి,
విశాఖ జిల్లాపరిషత్.

త్వరితంగా భూసంస్కరణల అమలుకు మరికొన్ని రాజ్యాంగ చర్యలు: రాం వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 26: భూసంస్కరణ చట్టాల అమలులోనూ, మిగులు భూమిని నిరుపేదలకు పంచటంలోనూ తాప్పనికి దారి తీస్తున్న చట్టసంబంధమైన అవరోధాలను తొలగించే నిమిత్తం మరి కొన్ని రాజ్యాంగ చర్యలు అవసరమా అన. విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ జగజీవన్‌రాం ఈ నివేదికను తమ శాఖకు చెందిన పార్లమెంటరీ సంప్రతింపుల సంఘం సమావేశానికి తెలియచేశారు.

మిగులు భూమికి సంబంధించిన అంచనాలకూ, మిగులుభూమిగా గుర్తించబడి ప్రభుత్వం స్వాధీనంచేసుకున్న భూములకూ, వాటి పంపిణీకి మధ్యగల తేడాలను గురించి సంప్రతింపుల సంఘం చర్చించింది.

భూమి గరిష్ట పరిమితి చట్టాలను రాజ్యాంగంలోని 9వ షెడ్యూలులో చేర్చినా, శాసనాల అమలుకు చట్టరీత్యా ఎదురవుతున్న లుబ్రందులు తొలగిపోలేదని పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు. కోర్టులలో అనేక కేసులు పెండింగులో వుండటంవల్ల భూ సంస్కరణ చర్యలు ముందుకు సాగటం లేదనీ, తిర్యగ్లివర్బాయనీ సభ్యులు మంత్రి దృష్టికి తెచ్చారు.

వ్యవసాయ సంస్కరణల అమలులో రాష్ట్రప్రభుత్వాలలోనేగాక బ్లాకుల స్థాయిలో సైతం ప్రజలు పాల్గొనేటట్లు చూడాలనే ప్రతిపాదన ఒకటి ప్రభుత్వం పరిశీలనలో వుందని శ్రీ జగ్‌జీవన్‌రాం తెలియజేశారు. బ్లాకుల స్థాయిలో ప్రజలకు జోక్యం కలిగిస్తే, మిగులు భూమిని గుర్తించటంలోనూ, దానిని భూ లేని పేదలకు పంచటంలోనూ పని చాల సుకరం కాగలదనే అభిప్రాయాన్ని ఆయన వెల్లడించారు.

కౌలుదార్ల తొలగింపు విషయం ప్రస్తావించి, ఈ విషయాలలో మరింత అప్రమత్తంగా వుండవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలను కోరటం జరిగిందని మంత్రి అన్నారు. ప్రజలు అప్రమత్తంగా వుంటే ఇలాంటి అక్రమాలనునిరోధించటంలోరాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవటానికి దోహదం జరుగగలదని మంత్రి అన్నారు.

నీటిపారుదల ప్రాజెక్టుల ఆయకట్టు అభివృద్ధి కార్యక్రమం విషయంలో యింత వరకూ సాధించిన ప్రగతిని మంత్రి సభ్యులకు తెలియచేశారు.

ఆయకట్టులభివృద్ధి కార్యక్రమానికి కేంద్ర ఠంగంలో రు. 120 కోటు, రాష్ట్ర రంగంలో 296 63 కోట్లు కేటాయించబడాయనీ, ఈ మొత్తాలనాక ఈ కార్యక్రమానికి ఆర్థిక సంస్థలనుండి రు. 210 కోట్లు లభించగలవని శ్రీ రాం వెల్లడించారు.

"పెద్దరకం, మధ్యరకం నీటి పారుదల ప్రాజెక్టులలో ప్రభుత్వ పెట్టుబడి దాదాపు రు. 3000 కోట్ల వరకూ వుందనీ, ఆయన అన్నారు. ఈ చర్యలు తీసుకునే బాధ్యత ఆయకట్టు అభివృద్ధి సంస్థలదనీ, ఈ మొత్తాలు ఆయా సంస్థలు సమకూర్చుకోవలసి వుంటుందనీ శ్రీ రాం తెలియచేశారు.

1975 ఖరీఫ్ కాలంలో వివిధ రాష్ట్రాలకు ఎరువుల పంపిణీని గురించి సంఘం చర్చించింది. ఏ రాష్ట్రమైనా ఎరువులు అదనంగా కావాలని కోరితే సరఫరా చేయటం జరుగుతుందని శ్రీ రాం హామీ యిచ్చారు. ఎరువుల ధరలను ఇటీవలనే తగ్గించటం జరిగిందనీ, ఈ విషయంలో సబ్సిడీ మొత్తం రు. 179 కోటు చేరుకుందనీ ఆయన అన్నారు. 1975 ఖరీఫ్ కాలంలో రాష్ట్రాలలో, కేంద్ర పాలిత ప్రాంతాలకూ, లోటులకు కేటాయించిన ఎరువులు 21.40 లక్షల టన్నులని శ్రీ రాం వెల్లడించారు.

టి. టి. డి. గుమాస్తా సస్పెన్షన్

తిరుపతి, ఆగస్టు 26: తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన ఒక నిఘానిభాగం అధికారితో అసభ్యంగా ప్రవర్తించిన ఒక దేవస్థానం గుమాస్తాను సస్పెన్షన్‌లో వుంచటం జరిగింది. క్రిందటి శుక్రవారం రాత్రి ఫోన్‌లో జరిగిన సంభాషణలో గుమాస్తా అసభ్యంగా మాట్లాడినట్లు చెప్పబడుతున్నది.

టి. టి. డి. కార్యనిర్వహణాధికారి—ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్ వివిధ శాఖలను హఠాత్తుగా వెళ్లి తనిఖీచేస్తూ విధినిర్వహణలో ప్రాలుమాలిక చూపినవారిని శిక్షిస్తున్నారు.

మహబూబ్ నగర్ జిల్లా అభ్యారీ వేలం

మహబూబ్‌నగర్, ఆగస్టు 25: ఈ జిల్లాలోని 477 కల్లు, 181 సారా అంగళ్ళ బహిరంగ వేలం ఈమధ్య ఇక్కడ జరిగింది. 74—75లోరు.83,03,570—28 అదాయంరాగా తనిఖీదారిరు.1,34,37,215.52 వచ్చింది. కలెక్టరు. ప్రకాశాపాండ్యన్ జి. రె. అధికారి శ్రీ టి.వి. ఆనందకుమార్, డిప్యూటీ కమిషనరు శ్రీ ఆర్. ఆర్. రాజు సమక్షంలో ఈ వేలం జరిగింది.

మన్మాడ్ - బొరంగాబాదు బ్రాడ్‌గేజి

అవురంగాబాదు ఆగస్టు 26: మన్మాడ్, అవురంగాబాదుల మధ్యకల మీటర్ గేజి రైలు మార్గాన్ని బ్రాడ్‌గేజిగా మార్చే మొదటి దశ పనికి రైల్వేబోర్డు ఆమోదం తెల్పిందని, ఈ పని అతి త్వరలో ప్రారంభం కానున్నదని నిన్న ఇక్కడ అధికార రీత్యా తెలియవచ్చింది.

తిరుపతి దేవుని బంగారం అమ్మకానికి కేంద్రం అనుమతి

తిరుమల, ఆగస్టు 26: తిరుమల తిరుపతి దేవస్థానం వారు తమవద్ద పేరుకు పోయి వున్న బంగారం నిల్వలలో సగాన్ని విక్రయిస్తారని, దీనివల్ల మూడు కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు శ్రీ సి. అన్నారావు నిన్న పత్రికాప్రతినిధులకు తెలియజేశారు. ఈ బంగారాన్ని అమ్మడానికి భారత ప్రభుత్వం అనుమతి నిచ్చింది.

బంగారాన్ని విక్రయించడంవల్ల వచ్చేమూడు కోట్ల రూపాయలలో రెండు కోట్ల రూపాయిలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిఠాపురుచేసిన పరిశ్రమలకు ఋణాలను ఇచ్చే ఒక బాంకులో జమకట నున్నామని, అనిఅంగా దేవస్థానం ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలస్థాపనకు ప్రభుత్వానికి పరోక్షంగా పాయపడుతుందని శ్రీ అన్నారావు తెల్పారు. మిగతా కోటిరూపాయలను ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణాసంస్థకు అప్పుగా ఇస్తారు. ఈ డబ్బుతో బస్సుస్టేషన్ల స్థితిగతులను మెరుగుపరచాలని, యాత్రికులకు మరి కొన్ని సౌకర్యాలను కలిగించాలని కోరనున్నారు. కాలక్రమేణా రోడ్డురవాణాసంస్థకు మరికోటిరూపాయల ఋణం మంజూరుచేయబడుతుంది. అంటే రోడ్డు రవాణా సంస్థకు మొత్తం రెండుకోట్ల ఋణ సహాయం ఇస్తారు. దీనికి తోడు చైనాదు రాక్రమణ సమయంలో దేవస్థానం ప్రభుత్వంవద్ద బంగారు బాండ్లు కొన్నది. నిబంధనపైన దేవస్థానానికి వడ్డీ క్రింద సాలీనా డెబ్బై ఐదు లక్షల రూపాయలు రాగలవని శ్రీ అన్నారావు తెల్పారు. ఈ మొత్తాన్ని దేవస్థానం సాంఘిక సంక్షేమ కార్యకలాపాలకు వినియోగిస్తుందని కూడా ఆయన చెప్పారు.

సింగరేణి కార్మికులకు స్టోర్సుల ద్వారా సరుకు పంపిణీకి విజ్ఞప్తి

కొత్తగూడెం, ఆగస్టు 25: అత్యవసర వస్తువులు అన్నింటినీ కోపరేటివ్ స్టోర్సుల ద్వారా పంపిణీ చెయ్యాలని సింగరేణి బొగ్గు గనుల యాజమాన్యానికి కొందరు ప్రముఖులు విజ్ఞప్తి చేశారు.

సింగరేణి గనుల యాజమాన్యం తరపున తెరవబడిన చౌక దుకాణాలలో కుటుంబం ఒక్కంటికి 40 కిలోల మంచి బియ్యం సప్లయి చేస్తున్నారు. ఈ బియ్యం కిలో ధర రు. 1.80 పైసలు మాత్రమే. ఇంత మంచి బియ్యం ఇంత తక్కువ ధరకు ఇంకెక్కడా దొరకడం లేదు. ఇందుకు యాజమాన్యాన్ని మెచ్చుకుంటూ కార్మికనాయకుడు ఎస్. నారాయణరెడ్డి, జిల్లాకాంగ్రెస్ సమన్వయులు శ్రీ వేముల లక్ష్మీనారాయణ, శ్రీ ఎస్. వెంకటేశం ఒక ప్రకటనచేశారు. అందులోనే నారీ విజ్ఞప్తి చేశారు.

బొగ్గు కార్మికులచే సమ్మెలకు స్వస్తి

రాయపూర్, ఆగస్టు 26: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆర్థిక కార్యక్రమం అమలుకు సాయపడే ఉద్దేశంతో సమ్మెలు, లాకౌట్లు, పనిలో మందగొడితనానికి స్వస్తి చెప్పడానికి మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్ రాష్ట్రాలలో వార్ధా, కొర్బా, జగ్రఖండె, సోలపూర్ ప్రాంతాలలోకల 36 బొగ్గు గనులలో పని చేసే రమారమి సభ్యులదు వేల మంది కార్మికులు నిళ్ళుంచారు.

బొగ్గు గనుల సంస్థ పడమటి విభాగపు అధికార ప్రతినిధి నిన్న ఇక్కడ పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలియజేశారు. పడమటి విభాగం ఉత్పత్తిని పెంచడానికి, ఉత్పత్తి పొదుపుగా జరిగేటట్లు చూడటానికి గనుల నిర్వహణలో కార్మికులు పాలొనే ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.

నగర వార్తలు

రంగస్థల నటీనటుల సభ

రంగస్థల నటీనటులు, రచయితలు, నిర్వాహకులకు సంబంధించిన ఒక సభ రేపు సాయంత్రం 6 గంటలకు కళాభవనంలోని సంగీత నాటక అకాడమీ హాలులో జరుగుతుంది. ప్రధాని 20 సూత్రాల ప్రణాళికా ప్రచార సందర్భంగా ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. సం. నా. అకాడమీ సహాయ కార్యదర్శి శ్రీ బి. కృష్ణంరాజు సభకు అధ్యక్షత వహిస్తారు.

కొత్త తపాలాబిళ్ల విడుదల

ఆఫ్రికా దేశంలోని 'నమీబియా' పై అంతర్జాతీయ సౌహార్ద చిహ్నంగా ప్రప్రథమ తపాలా బిళ్లను పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ సి. ఎస్. రాఘవాచారి హైదరాబాదు ప్రధాన తపాలా కార్యాలయంలో విడుదల చేశారు. 'నమీబియా దినోత్సవం' సందర్భంగా ఈ తపాలా బిళ్ల విడుదల చెయ్యబడింది.

అప్రెంటిస్ శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవం

సంజీవరెడ్డినగర్‌లోని రాష్ట్ర ఆరోగ్య రవాణా సంస్థలో రేపు మధ్యాహ్నం 12 గంటలకు ఆరోగ్యశాఖమంత్రి శ్రీ కె. రాజమల్లు, అప్రెంటిస్ శిక్షణ కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేస్తారు. వైద్య, ఆరోగ్యశాఖ డైరెక్టరు డా. ఎస్. ఎన్. మాథుర్ అధ్యక్షత వహిస్తారు.

లక్ష్మీనారాయణ గుడిలో భాగవత సప్తాహం

శ్రీ గోపాలకృష్ణ భక్తమండలి అధ్వర్యంలో సికిందరాబాద్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయములో శ్రీ నారాయణభట్ట కృష్ణమూర్తిశాస్త్రి 27 నుంచి సెప్టెంబరు 2 వరకు ఉదయం 8 గం.ల నుంచి 11 గం. వరకు, సాయంత్రం 3 గం.ల నుంచి 7 గం. లకు భాగవత సప్తాహ కాలక్షేపం చేస్తారు. సెప్టెంబరు 3న రుక్మిణీ కల్యాణము, 4న ఉట్టిబోట్టడం జరుగుతాయి.

అగస్టు 30 న కబేళాల మూసివేత

జన్మాష్టమి సందర్భంగా ఆగస్టు 30న రాజధానిలో కబేళాలన్నీ మూసివేయ బడతాయని నగరపాలక సంఘం ప్రకటిస్తున్నది.

పి. హెచ్. డి. డిగ్రీలు

ఉస్మానియా విశ్వవిద్యాలయం బయోఫిజిక్సులో శ్రీ జి. బి. రామప్రసాదరావుకు, జెనెటిక్సులో కుమారి ఎ. పద్మకు పి హెచ్.డి. డిగ్రీలు నిచ్చింది.

బస్సు సర్వీసు

ప్రజల విజ్ఞప్తి, అవసరాన్ని బట్టి 102వ రూట్‌లో రెండు ట్రిప్పులలో ఒక బస్సు సర్వీసును పెంచడం జరిగింది. ఈ బస్సు సంతోష్‌నగర్ కాలనీ నుండి ఉమెన్స్ కాలేజికి వెడుతుంది. ఉదయం 8—04 గంటల నుండి రాత్రి 8—58 గంట వరకు తిరుగుతుంది. స్కూలు పిల్లలు సౌకర్యార్థం ఉదయం ఒక్కసారి, మధ్యాహ్నం ఒకసారి సంతోష్‌నగర్ కాలనీ నుండి ఫతేమైదాన్‌కు మాదన్నపేట మీదుగా వెడుతుంది. ఈ రెండు ట్రిప్పులతో సంతోష్‌నగర్ కాలనీ—ఉమెన్స్ కాలేజ్ మధ్య 12 సార్లు తిరుగుతుంది.

కృష్ణస్వామి ముదిరాజ్ జయంత్యుత్సవాలు

ఆగస్టు 30న రాజధానిలో శ్రీకృష్ణస్వామి ముదిరాజు జయంత్యుత్సవాలు ఆంధ్రప్రదేశ్ ముదిరాజ మహాసభ ఆధ్వర్యాన జరుగుతాయి. ఆ రోజు ఉదయం 9 గం.లకు గాంధిజ్ఞాన మందిర్‌లో జరిగే సభకు శాసనసభ్యుడు శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహిస్తారు. మంత్రులు శ్రీ రాజారాం శ్రీ మునిస్వామి పాల్గొంటారు. 28వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముదిరాజ సట్టుభద్రుల సంఘం కృష్ణస్వామి ముదిరాజ స్మారక పత్రిత్వ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తుంది.

కల్తీ వేరుశనగ నూనె డబ్బాల స్వాధీనం

రాష్ట్ర నిఘా విభాగం వారు గత శనివారం రాజధాని మార్కెట్ ప్రాంతాలలోదాడులుజరిపి, అనుమతి కలిపినట్లు అనుమానమున్న 20 డబ్బాల వేరుశనగనూనెను స్వాధీనం చేసుకున్నారు. ఒక్కొక్క డబ్బానుండి కొంచెం నూనెతీసి పరీక్షార్థం పంపారు.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఉస్మానియా మెడికల్ కాలేజి హైదరాబాద్ (ఆం. ప్ర.)

ప్రకటన

సి. ఓ. సి., బి. డి. ఎస్. కోర్సు నందు 1974—75 సం. నందు ప్రవేశములకు దరఖాస్తుల యొక్క అమ్మకము మరియు భర్తీ చేసిన దరఖాస్తు ఫారములు అందుకొనుటకు సంబంధించి యీ ఆఫీసు చే జారీ చేయబడిన ప్రకటనను రద్దు చేయుచు యీ దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేదీని 9—9—75 సా. 5 గం.ల వరకు పొడిగింపబడినదని యీ ప్రకటనద్వారా తెలియజేయడమైనది.

ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారములకు గాను రు. 5 లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేక ఏ బంతర ప్రభుత్వ ఖజానాయందుగాని "056 సేషనరీ మరియు ప్రింటింగ్ సేల్ ఆఫ్ గెజెట్ వగైరా" అను హెడ్ ఆఫ్ అక్కౌంటునకు చెల్లించి పొందిన చలానాను దాఖలుపర్చి యీ కాలేజి ఆఫీసు నుండి అన్ని పనిదినములలో పనిచేయు సమయమందు ఉ. 10.30 గం.ల నుండి సా. 5 గం.ల వరకు పొందవచ్చును. అభ్యర్థన ఉత్తరమునందు పూర్తి పేరు మరియు అభ్యర్థి యొక్క పోస్టులు అడ్రసువ్రాసి, దానితో కూడా స్వంతచిరునామాగల 25.4సె.మీ. × 10.16సె.మీలుగల కవరుపై రు. 2.50ం విలువగల స్టాంపులు అంటించి, జతపర్చి పంపవలెను. ఎట్టి పరిస్థితుల యందును నిర్ణీత తేదీ మరియు సమయం దాటి చేరిన దరఖాస్తులు అంగీకరింపబడవు. పోస్టులు ఆలస్యములు యింతమాత్రమను నున్నింపబడవు.

డా. జి. నర్సింగ్ రావు,
ప్రిన్సిపాల్,
ఉస్మానియా మెడికల్ కాలేజి, హైదరాబాద్.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు

నాగపూజా మహిమ—బాలాజి, రీగల్, అంజలి
జేబుదొంగ—సంగం, పారడైజు, మీరా
ముత్యాల ముగ్గు—సుదర్శన్ 70 ఎం.ఎం., అలంకార్
చీకటి వెలుగులు— వెంకటేశ, రాజేశ్వర్
బలిపీఠం— బసంత్, నిశ్రాణి
బాబు నిజలింగం
జీవనజ్యోతి— శాంతి
నాకూ స్వతంత్రం వచ్చింది—దీపక్, సెలెక్ట్
అన్నదమ్ముల అనుబంధం— సుదర్శన్ 35 ఎం. ఎం.
కంచుకోట— అప్సర
మైనర్ బాబు— సాగర్
సంసారం— జగత్
రాముని మించిన రాముడు— నోబుల్
రాజా శారద

హిందీ:

మనూరా సంసార్— నవరంగ్, శాన్, సుధ, ప్రశాంతి, టివోలి
దో జాట్—దిల్‌షాద్, స్కైలైన్, అల్కా, నటరాజ్, శోభన
అనూనష్— విక్రాంతి, పాజా
ప్రతిజ్ఞ—అశోక్, ప్రభాత్, సంగీత, ఆశా
ఖుష్‌బూ— రాయల్, మనోహర్
కానూన్‌కా— లత, అజంతా
సాప్ అపుర్ పుణ్— శ్రీమహల్
మజ్‌బూర్ సత్య
రాంపూర్ కా లక్ష్మణ్— మినర్వా
చోర్ నహీయ్ చోర్— ప్రిన్సెస్
ఉరన్ ఖటోలా కమల్
హేరీ మేరా కామ్—రామకృష్ణ 35ఎం. ఎం.
మిలి— బప్పుడ్
దోజాసూస్— రామకృష్ణ 70 ఎం. ఎం.
దీవార్— కల్పన, ప్రకాష్, యూకాలి, ప్రేమ్
జంజీర్— రాజకమల్
ప్యాసా— పారడైజ్
ఇంగ్లీషు
చిట్టీ చిట్టీ, బాంగ్ బాంగ్ లిబర్టీ
జానీయూమా లైట్ హౌస్
ది క్రేజీ బాయ్ ఆఫ్ ది నేమ్స్— శ్రీనివాస

ఉదయంసినిమాలు

తెలుగు:

విరోధి దేవదాసు జగత్
శాంతినివాసం సంగం
అగ్గిపిడుగు వెంకటేశ
చిక్కడు దొరకడు శాంతి
శభష్‌రాజా ప్రభాత్
మారిన మనిషి దీపక్
కదలండి వదలండి సుదర్శన్ 70. ఎం.ఎం.
సతీసావిత్రి సువర్ణన్ 35. ఎం. ఎం.
పాతాళ భైరవి సాగర్
శ్రీకృష్ణ తులాభారం బాలాజి
విప్లవం వర్ధిల్లాలి రూప్ సినిమా
బుల్లెమ్మా — బుల్లోడు రీగల్
చెల్లెలి కాపురం అంజలి
నేనే మొనగాణి పారడైజు
విక్రమార్కుడు విజయం మినర్వా
నిరోషి కబుకా
దేవుడిచిన భర్త రాజేశ్వర్
అగ్గిబరాటా కమల్

హిందీ

రజనిగంధ (సప్తగిరి)
దో బదన్ స్కైలైన్
పరిచయ్ శ్రీనివాస
ఖిలౌనా సంతోషి మా దిల్‌షాద్
హాకీకర్ పాలస్
ఎక్ హసీనా దో దివానా పాలెస్
డబుల్ క్రాస్ జమున్
టూకూర్ జర్నైల్ సింగ్ అజంతా
నయా దవుర్ బసంత్
ఇంతిహాన్ అశోక్
యాద్‌గార్ నవరంగ్
బక్ గయా అన్‌మాన్ లత
టాక్సీ డ్రైవర్ విక్రాంతి
ఇంగ్లీషు
లాస్ట్ బస్ నటరాజ్
ఎ కేండిడేట్ ఫర్ కిల్లింగ్

కావలెను

కొత్త నటులు కావలెను

మేము నిర్మిస్తున్న తెలుగు చిత్రములో నటించుటకు ఉత్సాహవంతులైన 20—26 సంవత్సరముల మధ్య వయస్సు గల యువకులు కావలెను. పై అర్హతలుగలిగి మా చిత్రములో నటించగలవారు తమ ఫోటోలను 35 పై. స్టాంపులతో వెంటనే ఈ క్రింది అడ్రసుకు పంపవలెను. స్వయంగా ఏ విధమైన సంప్రదింపులు జరుపుటకు వీలుకాదు.

SreePictures, Durga Agraharam, Vijayawada— 2.

అమ్మకము

స్టీల్ ఫర్నిచర్ మందములు, అన్ని సైజులు తక్కువ రేట్లతో హోల్‌సేల్‌గా, రిటైల్‌గా అమ్మబడును. నవరంగ్ ఇండస్ట్రీస్, నవరంగ్ టాకీసు వద్ద, విజయవాడ—2. ఫోన్ 74919





మీరు తెగుళ్ళను వెంటనే నాశనము చేసే ప్రమాదకరమైన విషమును ఇస్తున్నారా? లేక మంచి నీటిని ఇస్తున్నారా?

మామూలు ఎండోసల్ఫాన్ నీటిలో సరిసమానంగా కలవదు. అందువలన మీ పంటలో కొంత భాగానికే రక్షణ ఉంటుంది. మిగిలిన దానికి పట్టి నీటి స్ప్రే మాత్రమే దొరుకుటవలన, రక్షణ లేక తెగుళ్ళ బారి పడవలసి వస్తుంది.



చేవిసల్ఫాన్ యొక్క ప్రత్యేక డిస్పర్సింగ్ ఏజంట్ మీకు సరిసమానమైన మిశ్రమమును ఇవ్వటమేకాక, మొక్కలు అన్ని భాగాలలో ఉండే తెగుళ్ళ నన్నింటినీ నాశనము చేసి, మీ పంటకు రక్షణ నిస్తుంది.

మీరే ఈ క్రింది పరీక్షను చేసి చూడండి :
సరిసమానముగా నీటితో

అమ్మబడును

అన్ని రకములైన మరియు సైజులలో నున్నవారు, ప్రింటింగ్ ప్రెస్, సామిల్లుల యంత్రములు లభించును. వెంటనే పరపరా అమ్మబడును. వాయిదాల కొనుగోలు పద్ధతి కూడ గలదు. MODI, 28/B Post Office Street, Madras-I.

అధిక రాలుబడినిచ్చు టి.9 మినుములు

విత్తనములు అమ్మకమునకు కలవు. వివరములకు: ఎ. సుబ్బారావు, పునాదిపాడు (పి.ఒ) కంకిపాడు కృష్ణా జిల్లా.





భద్రాచలం గ్రామ పంచాయితీ కార్యాలయం

ఆర్. ఒ. సి. నెం. 554/75 తేది 22—8—75.

టెండరు నోటీసు

ఖమ్మంజిల్లా, భద్రాచలం తాలూకా — భద్రాచలం గ్రామపంచాయితీ తాలూకు యీ దిగువ తెలుపబడిన పనులు చేయుటకు ది 6—9—1975 వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు సీలువేసిన టెండర్లు, కార్యనిర్వహణాధికారి మరియు స్పెషల్ ఆఫీసరుగారిచేగాని లేక వారిచే అనుమతి పొందిన మరియొకరిచేగాని స్వీకరించబడును. టెండరు షెడ్యూలు ఆఫీసులో రూ. 10—00 లు చెల్లించి పొందవచ్చును. ధరావతు చెల్లించగా యిచ్చిన రసీదు / చలాను టెండరు షెడ్యూలులో జతపరచవలెను. ఆట్టు జతపరచని టెండర్లు అంగీకరించబడవు. కార్యాలయమునకు సకాలములో రాబడిన టెండర్లు టెండరుదారులు గాని వారిచే అనుమతింపబడిన వారి సమక్షంలోగాని అదే రోజు మధ్యాహ్నం 4 గంటలకు తెరువబడును. టెండరుదారులుగాని, వారి ఏజంట్లుగాని రాని పక్షములో గూడ టెండర్లు తెరువబడును. ఏ ఒక్క టెండరుగాని, అన్ని టెండర్లుగానీ ఎట్టి కారణములు తెలుపకయే నిరాకరించుటకు గ్రామ పంచాయితీకి అధికారము కలిగి యున్నది. మిగతా విషయములు ఆఫీసు పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును. — (కాంట్రాక్టు పద్ధతి కె—2.)

వరుస నెం.	పని పేరు.	ఎస్టిమేటు రూ.	ధరావతు రూ.	పనిపూర్తిచేయు వలసిన కాలం
1.	శ్రీరామ్ ఫోటోస్టూడియోనుండి బ్రాహ్మణ వీధి చివరివరకు తారురోడ్డు వేయుట.	రూ. 10000	రూ. 500	4 నెలలు
2.	పి. డబ్ల్యు. డి. రోడ్డునుండి ఐ. డి. హాస్పిటల్ వరకు లార్‌రోడ్డు వేయుట.	8000	400	4 నెలలు
3.	అంబసత్రం రోడ్డునుండి అహమ్మదాలి రోడ్డు (గుట్టపైకి) వైటల్‌రోడ్డు వేయుట.	7000	350	4 నెలలు
4.	పాత పంచాయితీ ఆఫీసురోడ్డు నుండి తాతగుడివరకు (సోకల నాగరత్నమ్మ యింటి మీదుగా) డ్రైను మరియు గ్రావెల్ రోడ్డు వేయుట.	6500	325	4 నెలలు
5.	మంచినీళ్ళ శ్రీరాములు గారింటి నుండి పాత బర్మాషెల్ రోడ్డువరకు మెటల్ రోడ్డు వేయుట.	6000	300	4 నెలలు
6.	బందెల దొడ్డిలో షెడ్డు మరియునీళ్ల తొట్టి నిర్మాణము చేయుట.	5000	250	4 నెలలు
7.	గ్రామ పంచాయితీ భవనమువద్ద స్టోర్ రూము మరియు సెప్టిక్ మరుగుదొడ్డి నిర్మాణము	5000	250	2 నెలలు
8.	గ్రామ పంచాయితీ భవనం వరండాకు గోడకట్టి ఇనుప చట్రము గేటు (వెల్డింగ్)తో సహా	1500	75	30 దినముల
9.	పంచాయితీ కార్యాలయమునకు రెండు లేకు బీరువాలు 6′ × 3′ × 1½′ సైజు నప్లే చేయుట.		50	30 దినముల

కార్యనిర్వహణాధికారి & స్పెషల్ ఆఫీసర్,
భద్రాచలం గ్రామ పంచాయితీ, ఖమ్మం జిల్లా, ఏ. పి.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సాంఘిక సంక్షేమ శాఖ

నోటిఫికేషన్

1975-76 సంవత్సరమునకు భారత ప్రభుత్వ మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉపకార వేతనములు

1975—76 సంవత్సరమునకు భారత ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉపకారవేతనము లను పొందుటకుగాను అభ్యర్థులు తమ దరఖాస్తులను తేది 30—9—75 నాడు లేక అంతకుముందుగా యీ క్రింద యివ్వబడిన అధికారులకు సంపవలెను.

ఇందుకు సంబంధించిన దరఖాస్తుపత్రములు ఆయా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారుల (జనరల్) నుండి పొందవచ్చును.

ఉపకార వేతన దరఖాస్తులు	పంపుకొనవలసిన అధికారి
I పోస్ట్-మెట్రిక్ కోర్సులకు:	
1. షెడ్యూల్డు కులముల వారికి భారత ప్రభుత్వ స్కాలర్‌షిప్పులు (తాజా, రిన్యూవల్ మరియు రీవాలిడేషన్‌లకు చెందిన దరఖాస్తులు).	ఆయా జిల్లాల కలెక్టర్లు.
2. వెనుకబడిన తరగతులు, హరిజనమతాంతరులు మరియు ఆర్థికముగా వెనుకబడిన తరగతుల వారికి రాష్ట్ర ప్రభుత్వ— నాన్—రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్పులు (తాజా, రిన్యూవల్ అండ్ రీవాలిడేషన్‌లకు చెందిన దరఖాస్తులు).	—డిటో—
3. వెనుకబడినతరగతులు, హరిజనమతాంతరులు, మరియు ఆర్థికముగా వెనుకబడిన తరగతులవారికి రాష్ట్ర ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్పులు (తాజా, రిన్యూవల్, మరియు రీవాలిడేషన్‌లకు చెందిన దరఖాస్తులు.	—డిటో—
II ప్రీ-మెట్రిక్ కోర్సులకు:	
4. షెడ్యూల్డు కులములు, హరిజన మతాంతరులు, వెనుకబడిన తరగతులు, మరియు ఆర్థికముగా వెనుకబడిన తరగతులకు రాష్ట్ర ప్రభుత్వ నాన్ రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్పులు (తాజా రీన్యూవల్ మరియు రీవాలిడేషన్‌లకు చెందిన దరఖాస్తులు)	ఆయా జిల్లా సాంఘిక సంక్షేమ అధికార్లు (జనరల్)
5. షెడ్యూల్డు కులములు, హరిజనమతాంతరులు, వెనుకబడిన వర్గములు, మరియు ఆర్థికముగా వెనుకబడినతరగతుల వారికి రాష్ట్రప్రభుత్వ రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్పులు (తాజా, రిన్యూవల్ మరియు రీవాలిడేషన్‌లకు చెందినవి).	ఆయా జిల్లాలకలెక్టర్లు
III రాష్ట్రేతర స్కాలర్‌షిప్పులు:	
6. రాష్ట్రమునకు వెలుపల విద్యనభ్యసించుచున్న విద్యార్థుల విషయములో తాజా దరఖాస్తు ఫారములు రీన్యూవల్సుకు సిఫార్సులు మరియు రీవాలిడేషన్ దరఖాస్తులు	డైరక్టర్ ఆఫ్ సోషియల్ వెల్‌ఫేర్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

కె. మాధవరావు,
డైరెక్టర్ ఆఫ్ సోషియల్ వెల్‌ఫేర్.

DIPR No. 1025/Advt/75

సంక్షేమ పథకాలు పేదలకు అందుబాటులో వుండాలి

సూర్యాపేట, ఆగస్టు 25: ప్రభుత్వం బలహీనవర్గాల సంక్షేమం కోసం ఏర్పాటు చేస్తున్న పథకాలు పేదలకు వెనువెంటనే సహాయపడేలా చూడాలని కాంగ్రెసు కార్యకర్తలకు నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ఉద్బోధించారు.

కుల, మత, వర్గ విభేదాలను దృష్టిలో వుంచుకోకుండా ఈ సహాయం పేదలందరికీ అందుబాటులో వుండేట్టు చూడాలని, అందుకు కాంగ్రెసు కార్యకర్తలు ఎక్కువగా కృషి చెయ్యాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నల్గొండ జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ విజ్ఞప్తి చేశారు.

గ్రామాలలోను, తాలూకాలలోను ఎదురవుతున్న అనేక సమస్యల పరిష్కారం కోసం అధికారులు ప్రజా ప్రతినిధులతో ఒక ఆచరణ సంఘం వెయ్యాలని ఆర్థికశాఖ మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి అన్నారు.

సభాధ్యక్షత వహించిన 20 సూత్రాల అర్థిక ప్రణాళికను చిత్తశుద్ధితో ఆచరణలో పెట్టినప్పుడు దేశంలో దారిద్ర్యం అంతరించి పోతుందని ఆయన వాక్రుచ్చారు.

సమితి స్థాయిలో ఎదురయ్యే సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని, వారికి అలవి కానివి మాత్రమే తమ సమీపంకు పంపించాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు.

సభకు శాసనసభ్యుడు శ్రీ పి. రాజరత్నం అధ్యక్షత వహించారు. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ కుంభం రంగారెడ్డి, శ్రీయుతులు జి. ఎస్. రెడ్డి, ధర్మారెడ్డి, రామలింగారెడ్డి, జి. పిచ్చిరెడ్డి, నిమ్మలరాములు, పెద వెంకటరామారావు, తుమ్మల లక్ష్మారెడ్డి, శాసన సభ్యురాలు శ్రీమతి కమలమ్మ మొదలైనవారు ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ నర్సయ్య వందన సమర్పణ చేశారు.

పల్లె ప్రజలకు అత్యవసర వస్తువుల సరఫరా

అనంతపురం, ఆగస్టు 26: సెప్టెంబరు నెలనుండి పల్లెలకు చక్కెర, గోధుమలు, నియ్యం వగైరా అత్యవసర వస్తువుల సరఫరాకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టరు శ్రీ కె. చక్రవర్తి తెలియజేశారు. గ్రామాలలో డిపో యజమానులకు సప్లయి చేసిన వస్తువుల వివరాలను ప్రతి పల్లెలోనూ ప్రజలకు తెలియజేయు ఏర్పాట్లు కూడా చేశామని వారు అన్నారు.

ఈ ఏర్పాటువలన, డిపో యజమానులు సక్రమముగా పల్లెలలో ప్రతి యింటివారికి వారివారి కోటాలను యిచ్చుట కుపయోగపడునని నమ్ముతున్నామన్నారు. (స్వ.ని.)

మైసాకింద మాజీ యూనియన్ నాయకుల అరెస్టు

తిరుమల, ఆగస్టు 26: తిరుపతిలో నిన్న మైసా క్రింద 6గురిని అరెస్టు చేశారు. వీరు విధ్వంసక కార్యకలాపాలకు బాధ్యులని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

ఈ ఆరుగురు నాయకులు మాజీ టి.టి.డి రవాణా ఉద్యోగుల యూనియన్ నాయకులు. ఇటీవలే వీరు ఆర్. టి. సి. కి. బదిలీఅయ్యారు. (స్వ. వి.)

ఉద్యోగినులకు శిక్షణ కోర్సు

విజయవాడ, ఆగస్టు 26: అంతర్జాతీయ మహిళావత్సరోత్సవాలలో భాగంగా ఉద్యోగినులకుగాను ఏర్పాటుచేసిన వారం రోజుల శిక్షణ కోర్సుకు జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. సంతానం ప్రారంభోత్సవం జరిపారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 26: దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వానికి భారత రాయబారిగా శ్రీ నాగేంద్రదాస్ జానియమింపబడ్డారు. త్వరలో ఆయన ఈ పదవిని స్వీకరిస్తారు.

తిరుమల తిరుపతి దేవస్థానముల ముద్రణాలయం, తిరుపతి.

తిరుపతిలోని టి. టి. డి. ప్రెస్సుకు 1975—76 సంవత్సరమునకు ప్రింటింగ్ ఇంకులు సరఫరా చేయుటకు సీలువేసిన టెండరు ఈ క్రింది సంతకందారునికి 15—9—75 సా. 4 గంటలలోగా అందునట్లు కోరడమైనది. టెండరు కవరు మీద పని పేరును స్పష్టంగా వ్రాయవలెను. టెండర్లు అదే రోజు సా. 4—30 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే లేక వారి అనుమతి పొందిన అధికారిచే హాజరయిన టెండరర్ల లేక వారిచే గుర్తించబడిన ఏజెంట్ల సమక్షంలో తెరువబడును. టెండరు డాక్యుమెంటు వగైరాలను ప్రెస్ మేనేజర్ టి. టి. డి. ప్రెస్, తిరుపతివారి నుండి పొందవలెను. మేనేజర్, టి. టి. డి. ప్రెస్ తిరుపతి వారి పేర్న వ్రాసుకున్న అభ్యర్థనలలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టి. టి. డి. పేర్న తిరుపతి పోస్టు ఆఫీసులో మార్కు కొనుటకు వీలుగా డ్రా చేసిన రు. 2—00 విలువగల పోస్టల్ ఆర్డరును జతపరచి ఆలస్యాన్ని నివారించేందుకుగాను ఎక్స్‌ప్రెస్ డెలివరి ద్వారా పంపవలెను. మరియు స్వంత చిరునామా వ్రాసి, స్టాంపులు అంటించిన 4½″ × 9″ సైజు కవరును కూడా అభ్యర్థనతో జతపరచవలెను. ఇతర వివరములు కావలసినచో ప్రెస్ మేనేజర్, టి.టి.డి ప్రెస్, తిరుపతివారినుండి పొందవలెను.

(సం) పి. ఎస్ రాజగోపాలరాజు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆంధ్రా యూనివర్సిటి

నోటిఫికేషన్

1976 మార్చి — ఏప్రిల్ పరీక్షల నుండి ఈ యూనివర్సిటీ నిర్వహించే రెండు సంవత్సరముల ప్రీ— యూనివర్సిటీ పరీక్షకు ప్రయివేటు అభ్యర్థులను అనుమతించేందుకు నిర్ణయము గైకొనబడినదని ఇందుమూలముగా ఎల్లరకు తెలియపరచడమైనది. పై పరీక్షకు హాజరు కాదలచిన అభ్యర్థులు పూర్తి వివరములు, నిర్ణీత ఎగ్జంప్షన్ ఫారము కోసం తేది 1.9.75 తేదీన, ఆలోపుగా ఈ క్రింది సంతకపుదారునికి వ్రాసుకోవలెను.

ఏం. గోపాలకృష్ణారెడ్డి,
రిజిస్ట్రార్,
యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు.

Endt. No. C III (1) 3/489/75
dt. 17—8—75

వేలము ప్రకటన

జె.పుక్‌రాజ్ & కం, పాన్ బ్రోకర్ నెం. 8/164 బజారువీధి, తిరుపతి. లైసెన్స్ నెం. 2 CGR. వీరివద్ద కుదువవుంచినవగలు వాయిదా పోయినప్పటికిన్ని వాపసు తీసుకొనిపోని కుదువ వగలను తిరుపతి అడ్రస్ లైన్ నెం. 139 వద్ద 15—9—75 తేదీన ఉదయం 10 గంటలనుండి నాచే బహిరంగముగా వేలం వేయబడును. నటకల శ్రీరాములు సెట్టి, ప్రభుత్వము అనుమతించిన యేంద్రారు, 12.6.144 బజారు వీధి చిత్తూరు. ఏ. పి.

శ్రీ కృష్ణాశ్రమము హరిజన పారిశ్రామిక పాఠశాల, గుంటూరు-4.

మా పాఠశాలయందు కనీసపు చదువు 5వ తరగతి ప్యాసై వయస్సు—14 నుండి 17 సం. లోపు వుండవలెను. ప్రవేశము లభించు విద్యార్థులకు ఉచిత భోజన నివాసము మొదలైన వసతులు కల్పించి ఈ క్రింది వివరించిన శాఖలలో శిక్షణ యివ్వబడును.

1. వడ్రంగము: ఐదు సంవత్సరములు కోర్సు. నీలబను ప్రవారము అన్ని రకములైన డ్రాయింగులు, లెక్కలు, అనేక అధునాతన పర్నీచర్ పనులు నేర్చి డైరెక్టర్‌టెక్నికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికేట్ యివ్వబడును.
2. సిమెంటు: మూడుసంవత్సరములుకోర్సు. అన్నిరకములైన సిమెంటుతో అందమైన డిజైన్లు, రైతులకు, యిండ్లకు అవసరమగు అనేక పరికరములు తయారు చేయించి ట్రైనింగు యివ్వబడును.
3. మోల్డింగు(పోతపని):—మూడు సంవత్సరములు కోర్సు. పుగాకుబ్యారన్ పొయ్యిలు, అనేకరకాల మిల్లువిడిభాగాలు, వాటర్‌స్కీమ్ పైపులు, మేన్‌హోల్ కవర్సు కరిగించి పోతపోయించి సున్నితమైన నమూనాలైన, మెతడ్సుతో తీరీలు చెప్పి ట్రైనింగు యివ్వబడును.
4. టర్నింగు, వెల్డింగు: మూడు సంవత్సరములు కోర్సులన్ని రకములైనమిల్లు సామాన్లు యినుపకుర్చీలు, కిటికీ డిజైన్లు, యినప మంచాలు వగైరా వెల్డింగు, టర్నింగు చేయుట ట్రైనింగు యివ్వబడును.

గమనిక:—ఈ నవవకాశాన్ని వుపాచేయక, వెంటనే తమ విద్యార్థులకై అడ్రసుకు తెలుపుకొని, హరిజనులు, వెనుకబడిన తరగతులు, మొదలగు వారంతా ఈ మంచి అవకాశాన్ని వినియోగించుకోరుచున్నాము.

కాలంతో బాటు ఎదుగుతూ బహుమతులు కూడా తెచ్చే మహత్తర కానుక!

మా స్వర్ణోత్సవ సర్టిఫికేట్లు కొనండి. అన్ని సందర్భాలలోను బహూకరించేందుకు చక్కని కానుకలు. కాలంతోపాటు అభివృద్ధి చెందడమే కాక, ఆకర్షణీయమైన బహుమతులనుకూడా మీకు సమకూర్చింది రెండు విధాల లాభం చేకూర్చగలవు. మీ పిల్లల చదువులు, కుమార్తె వివాహం లేక మీ భవిష్యత్ భద్రతను గూర్చి మీకు కలత చెందుతున్నట్లయితే, మా స్వర్ణోత్సవ సర్టిఫికేట్లు కానీ ఆ సమస్యలకు ఉపయోగించుకోండి. ఇంకా ఆకర్షణీయమైన బహుమతులు గెలుపొందండి.

ఇవి మధ్యతరహా పెట్టుబడులకు కూడ మిక్కిలి అనుగుణమైనవి. ప్రతి నెల చక్ర వడ్డీ పొందే లాభం కూడా ఇందులో ఉంది. రు. 1000 విలువగల సర్టిఫికేట్ 61 నెలల తర్వాత మీకు 1661—00లు మీకు ఇవ్వగలదు. మా స్వర్ణోత్సవ సర్టిఫికేట్లు రూ. 100, రు. 1000, రు. 5000, రు. 10,000ం విలువలలో లభిస్తాయి.

రూ. 250 నుండి రూ. 10,000ల వరకు
గెలుచుటకు ఎన్నో ఎన్నో బహుమతులు.
ఆకర్షణీయమైన మా నగదు బహుమతుల విషయమై
మీ సమీపంలోని మా బ్రాంచీలో సంప్రదించండి.

సిండికేట్ బ్యాంక్
50 సంవత్సరముల ప్రవృద్ధిగల బ్యాంక్
హెడ్ ఆఫీసు: మణిపాల్ (కర్నాటక)

హౌస్‌ఫుల్ కలక్షన్లతో నడుస్తూంది!



నిర్మాత: శ్రీరామభద్ర పిక్చర్స్

సుఖంగా, సంతోషంగా ఉండండి ఇదే హర్యానా స్టేట్ లాటరీ విధానం

1700 బహుమతులు గెలవండి

మొదటి బహుమతి రు. 1 లక్ష

రెండవ బహుమతి రు. 10,000

యింకా అనేక యితర బహుమతులు

1,15,736 వ్యక్తులకు యిదివరకే రు. 3.08 కోట్లు చెల్లింపబడినవి.



డా. కె. జెయిన్, I.A.S., డైరెక్టర్
హర్యానా స్టేట్ లాటరీస్, చండీగఢ్

కావలెను

60 లేక 80 హార్సు పవర్ గల B.H.L. ఆయిలు ఇంజన్ కావలెను. ఉన్నవారు యీ దిగువ ఎడ్రసుకి తెలువవలెను.
శ్రీరామచంద్ర రైసు మిల్లు, పాలకొల్లు.

విశాఖపట్నం పోర్టు ట్రస్టు

బొటర్ హార్బర్ ప్రాజెక్టు

టెండరు నోటీసు NO. CE P)/7/75

వార్ జెర్ నుండి గ్రాయిన్ నెం. 2 వరకు 11 కెవి. సౌత్ టి లైనును పొడిగించే పనికి (అంచనా విలువ రు. 45000) అనుభవము గలిగి, ప్రసిద్ధి చెందిన మాన్యుఫాక్చరర్ల నుండి నిర్ణీత ఫారములలో సీలు వేసిన టెండర్లు 18—9—75 సా. 3 గంటల వరకు స్వీకరించబడును. టెండర్లు అదే రోజు సా. 3 గంటల తరువాత తెరువబడును. టెండరు డాకుమెంట్లను 16—9—75 వరకు మాత్రమే ఆఫీసు పనివేళలలో జారీ చేయుదురు. పై వెలియు పరచిన తేది, సమయమునకు తరువాత దాఖలగు టెండర్లు పరిశీలించబడవు. టెండర్లు పై తరహా పనులను నిర్వహించినట్లు తగిన బుజువులను టెండరు డాకుమెంట్లు జారీ చేయుటకు ముందు దాఖలపరచవలెను. టెండరు డాకుమెంట్లు జారీ చేయుటకు లేక నిరాకరించుటకు ఇంజనీర్ ఇన్‌చార్జి వారు హక్కు గలిగి ఉన్నారు.

ఆసక్తి గల టెండరర్లు రు. 25 లను ఎస్. ఏ. అండ్ పి. ఏ. ఒ. (ఆర్. ఇ. సెక్షన్) విశాఖపట్నం పోర్టు ట్రస్టు (అలాట్‌మెంట్ నెం. 777 / 51 /02 /01) వారికి చెల్లించి, రసీదును దరఖాస్తుకు జతపరచి చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్టు) అవుటర్ హార్బర్ ప్రాజెక్టు, విశాఖపట్నం పోర్టు ట్రస్టు, విశాఖపట్నంవారికి దాఖలు చేసి, టెండరు ఫారములను పొందవలెను. పోస్టల్ చార్జీలకు రు. 5 అదనంగా చెల్లించినప్పుడు డాకుమెంట్లు పోస్టులో పంపబడును. టెండరు డాకుమెంట్లకు మరియు పోస్టల్ చార్జీలకు చెల్లించిన డబ్బు ఎట్టి పరిస్థితిలోను తిరిగి యివ్వబడదు.

చీఫ్ ఇంజనీర్ (పి)

వివాహము

వరకట్నము కోరని వరులు, వర్ణాంతరములు కోరే యువతీ యువకులు, సాంప్రదాయక వివాహములు చేయగోరు పెద్దలు, అన్ని కులాల మతాల వారు మా సంస్థలో సభ్యులుగా చేరిన యెడల ప్రతినెల వధూవరుల చిరునామాలు పోస్టు ద్వారా తెలుపబడును.

Marriage links, Patamata, Vijayawada-6 Phone: 86-358.

లాటరీ టిక్కెట్లు

5—9—75, 12—9—75 ధ జరిగే కేరళ, తమిళనాడ్‌బంపర్‌లాటరీ15టిక్కెట్లు రు. 15 ఎం. ఒ. చేసినవారికి మా ఖర్చుతో రిజిస్టర్డు పోస్టులో పంపగలము. కేవలం తమిళనాడు కావలసినవారు రు.11లుపంపి. మిగతా ఏర్పాట్లకు మిగిలినారు. రు. 10 పంపినచో 10 టిక్కెట్లు మా ఖర్చుతో రిజిస్టరు పోస్టులో పంపగలం.

బ్రహ్మానందరెడ్డి లాటరీ ఏజెన్సీ, శీలంవారిపేట, గుంటూరు—1.

యువతీ యువకులకు పెద్దవారికి, పిల్లలకు బూట్లు, చెప్పులు 66% పన్నురాయితీతో మా బ్రాంచీలలో పొందండి.
ఫ్రెండ్స్ షూ కంపెనీ

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radhakrishna, Phones: 36992, 35867.